నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
1 ఏప్రిల్
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# నవరత్నాలతో నవమోసాలు

- బాపట్లను టూరిజం హబ్‌గా మారుస్తా
- ఆక్వా, హార్టికల్చర్‌ను అభివృద్ధి చేస్తాం
- బాపట్ల వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి దోపిడీదారు
- ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన సేవాతత్పరుడు
- బాపట్ల వైకాపా ఎంపి అభ్యర్థి ఒక రౌడీ
- ఎన్డీయే ఎంపి అభ్యర్థి నిజాయితీగల మాజీ ఐపిఎస్ అధికారి
- ఒంగోలు పుష్పకు మీరు ఓటు వేస్తారా
- జగన్ నాసిరకం మద్యం తాగి అనారోగ్యం పాలు
- అధికారంలోకి రాగానే మార్కాపురం కేంద్రంగా జిల్లా చేస్తా
- పూర్తికాని వెలుగొండను ప్రారంభించిన జగన్‌ను ఏమనాలి
- గోదావరి నీళ్లు సాగర్ కాల్వకు మళ్లిస్తే కరవే ఉండదు
- గల్లాలో డబ్బుల్లేక పెన్షన్ ఇవ్వలేదు, నెపం మాపైనా?
- జగన్ పాలనలో రాష్ట్ర దుస్థితిపై ప్రతి చోటా చర్చించాలి
- బాపట్ల, మార్కాపురం ప్రజాగళంలో తెదేపా అధినేత చంద్రబాబు

బాపట్ల, మర్కాపురం, మేజర్‌న్యూస్: మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఎన్డీయే ప్రభుత్వం రావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల, మార్కాపురం ప్రజాగళం సభలో జగన్‌పై చంద్రబాబు నిప్పులు చెరిగారు. ప్రజాగళం సభలకు వస్తున్న స్పందన చూస్తుంటే ఈ ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ప్రతిరోజు బటన్ నొక్కా, బటన్ నొక్కా అని జగన్ చెబుతున్నారు. బటన్ నొక్కింది ఎంత, ప్రజాధనం బొక్కింది ఎంత..? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ అరాచకాలపై ప్రజలంతా చర్చించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మేలు చేసే పార్టీ ఏదో, నష్టం చేసే పార్టీ ఏదో బేరీజు వేయాలని

మిగతా 7లో






## వైకుంఠ సమారాధన

మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం,
మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో
అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిమాకు ఆదర్శంగా నిలిచిన
మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు
ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ...

సోదరులు :
శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా పాండురంగారావు
శిద్దా నాగేశ్వరరావు, శిద్దా రాఘవరావు, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు
బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా వెంకటేశ్వరరావు
శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాశరావు
శిద్దా వెంకట హనుమంతరావు, శిద్దా సుధాకర్



కీ॥శే॥ శ్రీ శిద్దా వెంకట క్రిష్ణారావు గారు
జననం : 01-07-1940 మరణం : 22-03-2024

శ్రీ వాసవి గ్రానైట్స్ - చీమకుర్తి

వైకుంఠ సమారాధన : తేది : 01-04-2024 సోమవారం చీమకుర్తి నందు జరుగును కావున తెలియజేయడమైనది.

## జవహర్ నవోదయ కు ఎంపికైన వేమవరం విద్యార్థి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయిలో జరుపబడి,జిల్లా స్థాయిలో ఎంపిక చేసే ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు జరుపబడే జవహర్ నవోదయ,2024 జనవరి 20వ తేదీన జరిగిన ప్రవేశ పరీక్షలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేమవరం(ఎల్ ఈ) భట్టిప్రోలు మండలం బాపట్ల జిల్లాకు చెందిన విద్యార్థి చిలుమూరి హనీష్ కుమార్ విజయం సాధించిన సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పులి లాజరు,ఎన్ దేవరాజ్ లు ఆదివారం అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్,ఉపాధ్యాయిని ఏ వాణికుమారి,పేరెంట్స్ కమిటీ సభ్యులు,తల్లిదండ్రులు అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుపబడే ఈ ప్రవేశ పరీక్షలు సీటు సాధించిన విద్యార్థులకు సీబీఎస్ఈ సిలబస్ తోపాటు పూర్తి ఉచిత వసతులతో న్యాయమైన విద్యను టెన్ ప్లస్ టు వరకు పొందవచ్చునని ఎం ఈ ఓ లు తెలిపారు.

## వైసీపీలో చేరిన ముస్లిం మైనార్టీ వర్గసభ్యులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలం కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయితీ కి చెందిన ముస్లీం మైనారిటీ వర్గానికి చెందిన ఐదు కుటుంబాల వారు టిడిపిని వీడి వైసీపీలో చేరారు. కరీముల్ల భేగ్, షేక్ సుభాని,మహ్మద్ రఫీ, జన్నుఖన్ బాబు, రఫీ భేగ్ అను టీడీపీ కి చెందిన ఐదు కుటుంబాల వారు ఆదివారం కూచిపూడి లోని వేమూరు వైఎస్ఆర్ సీపీ ఇంఛార్జి మరియు నియోజకవర్గ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు సమక్షం లో వైఎస్ఆర్ సీపీ లో చేరడం జరిగింది.ఈ కార్య క్రమంలో మండల కో.ఆప్షన్ సభ్యులు సలీమ్ మరియు ఇతర ముస్లిమ్ మైనార్టీ నాయకులు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాపీ వర్కర్లుకు నూతన దుస్తులు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ కార్యాలయంలో తాపీ మేస్త్రీలు షేక్ బాజి ,సయ్యద్ బాజి ,సయ్యద్ సుభానిల సహకారంతో తమ దగ్గర పనిచేస్తున్న 25 మంది తాపీ కార్మికులకు రంజాన్ సందర్భంగా నూతన దుస్తులను అందజేశారు.రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని కోరుకొంటున్నట్లు తాపీ మేస్త్రి లు తెలియజేశారు.

## శరవేగంగా గ్రామ దేవత నాంచారమ్మ తల్లి ఆలయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్న వారిపాలెం గ్రామంలో గ్రామ దేవత నాంచారమ్మ తల్లి ఆలయం శరవేగంగా నిర్మాణం జరుగుతుంది. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ,దాతలు ,గ్రామ ప్రజల సహకారంతో గ్రామ దేవత ఆలయం నిర్మాణం జరుగుతుందని మాజీ సర్పంచ్ మడసాని వెంకయ్య ( ముసలయ్య ) తెలిపారు.ఈ ఆలయ నిర్మాణ కార్యక్ర మంను కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేస్తున్నారు.

# సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించండి: విజయ్ కుమార్





మద్దిపాడు, మేజర్‌న్యూస్: 2024 మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మద్దిపాడు మండలం ఇనమనమేళ్లూరు గ్రామం %వీజ% కాలనిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమం లో పాల్గొన్ని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ విజయ్ కుమార్ ని ఆశీర్వాదించాలని సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే & టీడీపీ అభ్యర్థి శ్రీ. బి. ఎన్. విజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు గారు, మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు గారు, గ్రామ పార్టీ అధ్యక్షులు భావన్నన్నారాయణ గారు, మాజీ ఎంపీటీసీ మందపల్లి శ్రీనివాసరావు గారు,ప్రభాకర్ రెడ్డి గారు,యూనిట్ ఇంచార్జి డోప్పా శేసయ్య గారు, డోప్పా సుబ్బారావు గారు, బొజ్జ మంగమ్మ గారు, సెల్వం గారు,గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు G. సురేష్ గారు, జనసేన ఎంపీటీసీ P. కృష్ణ గారు, రాంప్రసాద్ గారు,మహేష్ గారు, పాటిబండ్ల అజయ్ గారు, మండవ గోపి గారు,దాసరి రమేష్ గారు,రెబ్బవరపు ప్రభాకర్ గారు, ఏలీయా గారు, నాగరాజు గారు, బ్రహ్మరాజు గారు, సుజాత గారు, గోపి గారు, సురేష్ గారు,మరియు మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనగాని గెలుపు కోసం నా సాయి శక్తుల కృషి చేస్తా: ప్రేమ్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కోసం, శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ గెలుపు కోసం నా సాయి శక్తుల కృషి చేస్తానని రెబ్బా ప్రేమ్ చంద్ అన్నారు. మండలం గుళ్ళపల్లి గ్రామానికి చెందిన రెబ్బా ప్రేమ్ చంద్ ను రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సిఫారసు మేరకు బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏలూరు సాంబశివరావు ఉత్తర్వులు జారీ చేశారు. గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న ప్రేమ్ చంద్ నియామకం పట్ల మండల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన రెబ్బా ప్రేమ్ చంద్ మాట్లాడుతూ తన నియమాకానికి కృషి చేసిన రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్,టిడిపి పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, బాపట్ల పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు ఉప్పాల సాంబశివరావు,మండల తెలుగు యువత అధ్యక్షుడు కాటూరి నాగేశ్వరరావు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు వీరంకి వెంకట శివ, టిడిపి సీనియర్ నాయకుడు వంగర చక్రవర్తి,చెరుకుపల్లి పట్టణ టిడిపి అధ్యక్షుడు నాగుల పున్నారావు, బలుసుల పాలెం పార్టీ అధ్యక్షుడు పేరం శంకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు నేతృత్వంలో బాపట్ల జిల్లాలో క్రిస్టియన్ సెల్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడుగా నియమించిన ఎమ్మెల్యే సత్యప్రసాద్ కు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలూరు సాంబశివరావుకు రుణపడి ఉంటానన్నారు.

## 120 మందికి ఉచిత వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పెద్దింటమ్మ తల్లి కల్యాణ మండపంలో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో ఉచి త మెగా వైద్య శిబిరం ఆదివారం జరిగింది. ఈ శిబిరంలో విజయవాడ యూనియన్ హాస్పిటల్ డాక్టర్ ఎన్. మహేంద్రరెడ్డి, ఎన్ ఆర్ ఐ హాస్పిటల్ మాజీ అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ బి.తనుజలు పాల్గొని 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, గాదె మధుసూదనరెడ్డి ,డేగల రవిరెడ్డి ,సీనియర్ న్యాయ వాది కళ్లెం హరినాథరెడ్డి,మోదుగుల బసవపున్నారెడ్డి, న్యాయవాది పిట్ల శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, నంగు గోవర్ధన్ రెడ్డి, పులుగు లక్ష్మారెడ్డి ,అందరి వాడు అట్ల హరిబాబు రెడ్డి, సర్పంచ్ లుమోదుగుల శంక ర్ రెడ్డి,చీ రాల శ్రీనివాసరెడ్డి ,అట్ల అయ్యప్పరెడ్డి ,పిట్టు నాగ అంజనేయరెడ్డి ,పిట్ల వసంతరె డ్డి, బన్నారవురి సత్యనా రాయణ, అక్కల రమణారెడ్డి, మోహిద్దీన్ బేగ్ ,మస్తాన్ బేగ్ తదితర మండల ప్రము ఖులు పాల్గొన్నారు. ఎన్ సి సి విద్యా ర్థులు 30 మంది తమ సేవలను అందించారు.

# వైసీపీని వీడి,టీడీపీ తీర్థం పుచ్చుకున్న గ్రామ సర్పంచ్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని గొరిగ పూడి గ్రామ సర్పంచ్, వైసీపీ నాయకులు, తెలుగుదేశం పార్టీలో చేరారు.ఆదివారం మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు క్యాంపు కార్యాలయంలో వైసీపీ పార్టీ నుండి టీడీపీలో చేరిన భట్టిప్రోలు మండలం గొరిగపూడి గ్రామ సర్పంచ్ గరిగపాటి మల్లిక,మరియు ఆమె భర్త గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ అయిన గరిగపాటి వెంకటేశ్వర రావు,దూళిపాళ్ళ శివరామకృష్ణ తో పాటు పెరవలి కో-ఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఇక్కుర్తి నాగేశ్వరరావు (నాగయ్య) ఆధ్వర్యంలో 15 కుటుంబాల వారు పార్టీలో చేరారు. వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోనికి చేరిన వారిలో గొరిగపూడి గ్రామానికి చెందిన దూళిపాళ్ళ అప్పారావు, దూళిపాళ్ళ రామకృష్ణ,దూళిపాళ్ళ సుబ్బారావు,సీతాలపు సురేష్,గరికపాటి గోపాలరావు,ఇకుర్తి సాంబశివరావు(శివయ్య),వారితో పాటు 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పనిచేయాలని నిశ్చయించుకొని వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఇక్కుర్తి నాగేశ్వరరావు,కేసాని శివకృష్ణ,బండారు సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళంకు భారీగా తరలిన నాయకులు, కార్యకర్తలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగు ప్రజాగళం సభకు కర్లపాలెం నుంచి భారీగా తరలివెళ్లారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం వినేందుకు తెలుగుదేశం, జనసేన ,బిజెపి పార్టీల నాయకులు ద్విచక్ర వాహనాలు ,ఆటోలు ,కార్లలో సాయంత్రం 5 గంటల నుంచి బయలుదేరి వెళ్ళారు.



# పూలే, అంబేద్కర్ జయంతోత్సవాలకి పిలుపునిచ్చిన కుల నిర్మూలన పోరాట సమితి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు సిద్ధం అవుతున్న దోపిడీ దారుల ఎన్నిక(కు)ల కొట్లాటలో బలికావొద్దు.బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణంలో భాగ్య స్వాములవుదామని.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని పీడత వర్గాన్ని ఐక్యం చేస్తూ ఏప్రిల్ 11 (మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి) నుండి ఏప్రిల్ 14 (డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి) వరకు ఊరూరా జయంతోత్స వాలు జరపాలని కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె కృష్ణ పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినం అయిన ఏప్రిల్ 11 నుండి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు ఏప్రిల్ 14 వరకు ఆ మహనీయులను స్మరించుకుంటూ దేశంలోని పీడిత కులాల ప్రజలు వేడుకలు జరుపుకోవడం సాంప్రదాయంగా కొనసా గుతో ంది. ఈ నేపథ్యంలో దేశవ్యా ప్తంగా 18వ లోక్ సభకు, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి మే 13న ఎన్నికలు జరగనున్నా యని ప్రధాన ఎన్నికల కమి షనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ధన ప్రవాహన్ని అనుమతించేది లేదని,కండబలం, ధనబలం, తప్పుడు సమాచారం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనను సహించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.కమీషనర్ ఆదేశాలకు భిన్నంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఎలక్షన్ నోటిఫికేషన్ కి సంవత్సరం ముందు నుండే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహ ప్రతి వ్యూహాల్లో నిమగ్నమై ఉన్నాయి. టిడిపి, వైఎస్ఆర్ సిపిలకు ఈ ఎన్నికలు చావో, రేవో నిర్ణయించే వాతావరణం ఆంధ్రప్రదేశ్ లో నెలకొని ఉంది. అందుకే ఇరు పార్టీలకు చెందిన వారు సంవత్సర కాలంగా అవకాశం దొరికినప్పుడల్లా ఓటర్లకు చీరలు, గోడ గడియారాలు, గిఫ్ట్ బాక్సులు, రిస్ట్ వాచ్ లు పంచుతున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో గతంలో బిజెపితో కలిసి నడచిన టిడిపి అనంతరం విడిపోయి, ఐదేళ్లుగా కోల్పోయిన అధికారం కోసం నేడు మనువాద బిజెపి, జనసేనతో అనైతిక పొత్తు పెట్టుకుని అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది.వైసీపీ సిద్ధం అంటే టిడిపి కూటమి సంసిద్ధం అంటూ ప్రజల మీద దోపిడీ, పీడనలు, అణచివేతలు అమలు చేయడానికి అన్ని పార్టీల నాయకులు ప్రజలపై యుద్ధానికి సిద్ధం అవుతున్నారు.అధికారంలో ఉన్న వైసీపీ ఓట్లను అధికారికంగా, చట్ట బద్ధంగా ప్రజల డబ్బుతో బహిరంగ కొనుగోళ్ళకు తెగబడింది.మళ్ళీ నన్ను గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు అమలవుతాయి. వేరేవాళ్ళు అధికారంలోకి వస్తే పథకాలను అమలు చేస్తారో లేదో చెప్పలేను.అందుకే నన్నే మరోసారి గెలిపించండని జగన్ ప్రజలను భయపెడుతున్నాడు. అయినప్పటికీ ప్రజలు తనకే మళ్ళీ అధికారం కట్టబెడతారనే నమ్మకం లేదు. కాబట్టి కంప్యూటర్ల ద్వారా ఓట్లు పుట్టించడం, తొలగించడం లాంటి నేరాలకు పాల్పడుతున్నారు.

# దామచర్ల సమక్షంలో 100 కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మండలం చేజర్లలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు, ఒంగోలు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఏమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో వైసీపీను వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అలాగే చేజర్ల గ్రామం నుండి సర్పంచ్ చాగంటి రవికుమార్ రెడ్డి మరియు వారి అనుచరులు సుమారుగా 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకీ చేరారు.అలాగే కరవది గ్రామం నుండి వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు టోట్టెం పూడి యలమంద వారి కుటుంబ సభ్యులు మరియు అనుచరులు 25కుటుంబాలు తెలుగు దేశం పార్టీలోకి చేరారు. అలాగే వలేటివారిపాలెం గ్రామంకు చెందిన ముగ్గురు వాలెంటర్లు బోడి గంగాధర్, బోడి గోపాల్, రుద్రబోయిన కేశవ, వైసీపీ నాయకులు వలేటి హనుమంతరావు, సుదర్శ చందు, శ్రీపతి చందు తదితరులు 45 కుటుంబాలు తెలుగుదేశం పార్టులోకి చేరారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోవడానికి ఏంలేక ప్రతి విషయాన్ని రాజకీయం చేసి ఎక్కడ శాసన సభ్యులు ప్రయోజనం పొందాలని చూస్తోందని దుయ్యబట్టారు. పస లేని ప్రసంగాలతో ఇప్పటికే ప్రజలకు విసుగు తెప్పిస్తోన్న జగన్ ఇక చేసేదేం లేక తనకు తెలిసిన అబద్ధపు, తప్పుడు ప్రచారాల్ని తిరిగి నమ్ముకున్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఇందుకు పూర్తి భిన్నంగా సాగుతోన్న తెలుగుదేశం పార్టీ అధినేత ఇప్పటికే అన్నివర్గాలకు చేరువయ్యారని, అనుభవం, బాధ్యత ఉన్న నేతగా చంద్రబాబు చేసే పోరాటంలో అండగా ఉండాలని ప్రజలందరికీ పిలుపు నిస్తున్నామన్నారు. జగన్ నిర్వాకాల కారణంగా అయిదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయి ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారని, మిగిలిన రాష్ట్రాలతో పోటీలోనూ ఏపీ పూర్తిగా వెనకబడి పోయిందని ఆయన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి రివర్స్ పాలన నుంచి రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పరుగులో దౌడు తీయించగల డ్రైవర్‌గా ఉన్న చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రజలంతా గెలిపించాలని జనార్దన్ గారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో పోలవరపు వెంకట రామయ్య, కామేపల్లి శ్రీనివాసరావు, నల్లమోతు బాల గంగాధర్,గద్దె వెంకట కృష్ణ, నల్లమోతు రాంబాబు, యర్రంనేని నరసింహారావు, యర్రంనేని వెంకట శేషయ్య, కుట్టుబోయిన శేషయ్య, ప్రభాకర్, శేషయ్య, పవన్ పాల్గొన్నారు.

# మాగుంట సమక్షంలో టీడీపీలోకి లింగాపురం వైసీపీ నాయకులు



బెస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీబజారులో నిర్వహించిన ప్రజాగళం సభకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, వారి కుమారుడు రాఘవరెడ్డి టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గార్ల సమక్షంలో అర్ధవీడు మండలం, లింగాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ కండువాలు కప్పి వారిని సాదరముగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ అసెంబ్లీ, ఎంపీ స్థానాలకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడిన కంభం మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్, నరాల చెన్నారెడ్డి, శివరామిరెడ్డి, కేశవరెడ్డి, నన్నెబోయిన శ్రీనివాసులు, నరాల వెంకటేశ్వర రెడ్డి, నరాల రమణా రెడ్డి, కంబాల పెద్దన్న, భీమిరెడ్డి నారాయణ రెడ్డి, పీక్కిలి నరసింహులు, నన్నెబోయిన రాజయ్య, కొండేపి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని కాంక్షించే ఉగ్రన్నకే బీసీల మద్దతు

## బీసీల ఆత్మీయ సమావేశంలో వెల్లడి



కనిగిరి, మేజర్‌న్యూస్: వెనుకబడిన కనిగిరి అభివృద్ధిని కాంక్షించే మాజీ ఎమ్మెల్యే కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికే బీసీల మద్దతు అని బీసీ సంఘాల నాయకులు తెలియజేశారు. ఆదివారం బీసీ సంఘాల ఆత్మీయ సమావేశం కనిగిరి పట్టణంలో జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంఘ నాయకులు మాట్లాడుతూ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు కనిగిరి నియోజకవర్గం అభివృద్ధికి చేసిన పనులు నిదర్శనంగా ప్రత్యక్ష సాక్షిగా దర్శనమిస్తున్నాయని అలాగే ప్రస్తుత ఎన్నికల్లో విజయం సాధిస్తే చేయబోయే అభివృద్ధి పనులకి ప్రణాళికలను సిద్ధం చేసుకుని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎదురు చూస్తున్న ఆయనకు అండగా ఐక్యంగా నిలబడి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడని గొప్ప నాయకుడి వెంట నడిచేందుకు బీసీలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కనిగిరి అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా పరిశ్రమలను తీసుకువస్తారని ఫలితంగా వలసలు నివారించబడతాయన్నారు. బీసీలకు అండ తెలుగుదేశం పార్టీ జెండా అని బీసీలకి పెద్దపీట వేసి ఆదరిస్తారని అభ్యున్నతికి పాటుపడతారని పేర్కొన్నారు. బీసీ సంఘాలలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇచ్చే నాయకుడు ఉగ్ర అని తెలిపారు. 40 రోజులు కష్టపడి ప్రతి ఒక్క బీసీ తెలుగుదేశం పార్టీ విజయానికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో తొగట సంఘ నాయ కులు పల్లా మాలకొండయ్య, నూర్ భాషా సంఘ షేక్ బారాయ్ మామ్, బాల మదార్, మౌలాలి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కనిగిరి మనోహర్‌రావు, పాలూరి సత్యం,ఈదర రవికుమార్, చింతలపూడి వాసుదేవ రావు, ముదిరాజ్ సంఘం నాయకులు ఇండ్ల ఇండ్ల కోటేశ్వరరావు,ఈర్ల విజయరామరాజు, వాల్మీకి సంఘ నాయకులు చొప్పరపు తిరుపతయ్య, గడ్డి నరసింహులు, కొబ్బరి బోండాలు సుబ్బారావు, యాదవ సంఘం నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, చింతం పెద్ద శీను, చీర్ల నాగ, సూర్య బలిజ సంఘం నాయకులు చెరుకూరి నరసింహారావు,సీదా విశ్వేశ్వరరావు, మద్దెల ఆంజనేయులు, మేదర సంఘ నాయకులు వీర నరసింహులు, గౌడ సంఘ నాయకులు బ్రహ్మం గౌడ్, కెవిఎస్ గౌడ్, శాలివాహన సంఘం నాయకులు ఆంజనేయులు, రజక సంఘ నాయకులు చిలకపాటి లక్ష్మయ్య, వడ్డెర సంఘ నాయకులు రత్తయ్య, మైనారిటీ సంఘ నాయకులు ఎస్‌కే జానీ, నజీముద్దీన్, జంగం సంఘ నాయకులు బాలయ్య, దొమ్మరసంఘం నాయకులు అన్నపరెడ్డి కొండయ్య, ప్రసాద్‌లతో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చింతలపాలెంలో వైసీపీకి భారీ షాక్

## టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు

### కండువా కప్పి ఆహ్వానించిన డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్ న్యూస్ : మండలంలోని చింతలపాలెంలో ఆదివారం రాత్రి వైసీపీకి చెందిన పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో ఆ పార్టీకి భారీ షాక్ తగిలింది. చింతలపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని వారికి కండువా వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి సైకిల్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పని చేయాలన్నారు.సంపాదన కోసం తాను రాజకీయంలోకి రాలేదని ప్రజాసేవ చేసేందుకు ప్రత్యక్ష రాజకీయంలోకి వచ్చానని తనను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ప్రతి కార్యకర్తకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), బైరెడ్డి జయరామిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, డోలా శేషాద్రి, షేక్ గౌస్ బాషా, మన్నం రమణయ్య పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన హెడ్‌కానిస్టేబుల్‌కు ఘన వీడ్కోలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సుదీర్ఘ సేవలందించి పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌ను సన్మానించి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పోలీసు శాఖలో చేరి గత 37 సంవత్సరాల కాలం పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ విధులులో నిర్వహిస్తున్న ఎస్‌కె నాగూర్ మీరావలి ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్ప గుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచిపేరు ప్రఖ్యాతలు తెస్తాయని, విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో కుటుంబానికి దూరంగా ఉండి విధులు నిర్వహించారన్నారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్దత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవ పతకం, ఉత్తమ సేవ పతకం, క్యాష్ రివార్డ్‌లు అందుకోవటం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో వారికి ఏసహాయం కావాలన్నా పోలీస్‌శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్‌ఐ సీతారామి రెడ్డి, ఏఆర్ ఎస్‌ఐ తిరుపతి స్వామి, సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 4న కొత్తపట్నంలో యానాదుల ఆత్మీయ సమ్మేళనం



ఒంగోలు, మేజర్‌న్యూస్: యానాదుల సంక్షేమ పోరాట సంఘం ఆద్వర్యంలో ఈనెల 4వ తేదీన కొత్త పట్నంలోని వాసవీ కళ్యాణ మండపం ఆవరణలో జరుగనున్న యానాదుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు పిలుపునిచ్చారు. ఆదివారం యానాదుల సంక్షేమ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దొడ్డా.శ్రీనివాస రావు అధ్యక్షత అంబేద్కర్ భవన్ ఆవరణలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వెంగళరావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా దొడ్డా శ్రీను యానాదుల సమస్యల పట్ల నిరంతరం శ్రమిస్తూ అవసరం మేరకు దళిత సంఘాల నేతల మద్దతుతో ముందుకు సాగుతూ ఉన్నారన్నారు. దొడ్డా శ్రీనివాస్ మాట్లాడుతూ ఒంగోలు నియోజక వర్గ స్థాయి యానాదుల ఆత్మీయ సమ్మేళనం 4వతేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు కొత్తపట్నంలోని వాసవీ కళ్యాణ మండపం ఆవరణలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంటు వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఒంగోలు శాసనభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# 'గుడ్‌న్యూస్' అంధ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని పవర్ ఆఫీస్ ఎదురు ఉన్న బధిరుల గుడ్ న్యూస్ మినిస్ట్రీ స్కూల్‌లో ఈస్టర్ సందర్భంగా దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం స్కూల్ మేనేజర్ మోహనరావు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ స్కూల్ మేనేజర్ మోహనరావు విద్యార్థిని విద్యార్థుల కొసం పడుతున్న శ్రమవర్ణాతీతం అన్నారు.

ఈసందర్బంగా అందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెట్రా ఫౌండేషన్ డైరెక్టర్ జయరాజ్, దళిత నాయకులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడం చంద్రబాబు ఓర్చుకోలేకపోతున్నాడు: మోపిదేవి

రేపల్లె, మేజర్‌న్యూస్: వైయస్సార్ ప్రభుత్వం పేద ప్రజలకు సేవ చేయడానికి చంద్రబాబు నాయుడు జీర్ణించుకోలేకపోతున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు ఆదివారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటినుంచి ప్రతిపక్ష పార్టీలు వాలంటరీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని ఆలోచనతోనే ఉన్నాయని ఆరోపించారు. కరోనా కష్ట సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసిన వాలంటీర్లపై ప్రతిపక్షాలు చేస్తున్న కక్షపూరిత చర్య వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. వాలంటరీ విధులపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించడం పట్ల ఆయన అసహన వ్యక్తం చేశారు. ప్రతి నెల మొదటి రోజు వాలంటీర్లు నేరుగా అవ్వతాతలకు పెన్షన్ ఇచ్చే సౌకర్యానికి చంద్రబాబు అడ్డు తగిలారన్నారు. సిటిజన్ ఫోరం ఫర్ డెమోక్రసీ అనే సంస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల సేవలను నిలుపుదల చేశారన్నారు. దీనిని కేవలం ఏపీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలోనే స్థాపించారన్నారు. ఇందులో ఉన్నది చంద్రబాబు మనుషులే అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటింటికి పెన్షన్లు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే



ఇలా ఫిర్యాదు చేశారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కూడా 34 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చారు కాదా కేవలం పెన్షన్లు ఇస్తేనే ప్రజలు ఓటేస్తారా అని ప్రశ్నించారు. పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఆ ప్రభుత్వానికే ఓటు వేసేట్లయితే మొన్న వైసీపీకి అధికారం ఎలా వచ్చిందని అడిగారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను ఎవరు ప్రభావితం చేస్తున్నారని ప్రశ్నించారు.టిడిపికి ఓటమి భయం పట్టుకొని జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలకు అడ్డు తగులుతున్నారన్నారు. ఇలా ఎన్ని అవాంతరాలు ఎదురైనా వైసీపీ గెలుపు ఆపడం కష్టమన్నారు. గతంలో వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు పవన్ కళ్యాణ్ అసభ్యకరమైన మాటలతో ప్రచారం చేశారని గుర్తు చేశారు. మరోసారి వాలంటీర్ల పట్ల ఎలక్షన్ కమిషన్ పునరాలోచన చేయాలని రాజ్యసభ సభ్యులు కోరారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్ర అధికాంపక్షమైన మా పార్టీ అట్లా ప్రజలలో ఏ నాయకుడు నిజాయితీగా నాయకుడు ప్రజలు ఆలోచిస్తున్నారని ఆయన తెలిపారు. ఇంతటి దుర్మార్గపు ఆలోచన చేస్తు న్న ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజల సిద్ధంగా ఉన్నారని 2024 ఎన్నికలు లతో ప్రతిపక్షాలు కనుమరుగవడం ఖాయం అన్నారు. అవ్వ తాతలు వికలాంగులు పడుతున్న కష్టాన్ని గుర్తించి ఇంటి వద్ద కు పెన్షన్ అందిస్తుంటే చంద్రబాబు మిత్ర బృందం ఓర్చుకోలేక మరల అవ్వ తాతలను ఇబ్బందులకు గురి చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి వారికి ఓటు వేసి రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఎలాంటి వారిని ప్రోత్సహిస్తే పేద ప్రజలు మరింత పేదవారు అవుతారు అన్న సంగతి ప్రతి ఒక్కరు గుర్తిం చాలని కోరారు . ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, జిల్లా వ్యవసాయ సలహా సంఘం సభ్యులు తలశీల శ్రీనివాస రావు,మెడికొండ సుధాకర్ చంద్ర హాసన్, రావు ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కామూరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని నంద్యాల రోడ్డులో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వస్తున్న భక్తుల కొరకు వైఎస్ఆర్సిపి నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి సహకరించి ఐదు రోజులపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కామూరి రమణారెడ్డిగారి కి భక్తులతో పాటు ఆలయ నిర్వహకులు ధన్యవాదాలు తెలిపారు.

## భైరవకోనలో విద్యార్థుల సందడి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఆదివారం విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా జి.కందుకూరు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు భక్తులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వర స్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మాగుంట శ్రీనివాసరెడ్డి, గొట్టిపాటి లక్ష్మిని కలిసిన వేణు బాబు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మార్కాపురంలో చంద్రబాబు ప్రజాగలం సభ సందర్భంగా మార్కాపురంలోని మాగుంట కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి దర్శి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త కడియాల లలిత సాగర్‌ని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి గ్రామానికి చెందిన ఎస్టీ కుటుంబాలు, కరేడు పంచాయతీలోని పొర్లుకట్ట సంఘం ఎస్టీ కుటుంబాల ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కందుకూరులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో చేరారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో తమ సమస్యలన్నీ పరిష్కరిస్తానని, ఎవరికి ఏ అవసరం వచ్చినా తనను నేరుగా కలవచ్చని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ డే వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో ని అన్ని గ్రామాలలో గల ప్రార్థనా మందిరాలలో ఈస్టర్ డే వేడు కల ను విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. క్రైస్తవ సోదరులకు అత్యంత ప్రాముఖ్యమైన పర్వదినాల లో ఒకటైన ఈస్టర్ డే ను ప్రార్థన మంది రాలలో సంఘ కాపరుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల తో ఘనంగా నిర్వహి ంచి ఒకరికొకరు ఈస్టర్ డే శుభాకాంక్షలు తెలియజే సుకు న్నారు. ప్రభువైన యేసుక్రీస్తు వారు మానవుల పాప పరి హారధం కొరకు సిలువలో ప్రాణం పెట్టి చనిపోయి మూ డవ దినమున తిరిగి లేచిన సజీవు డైన ఏసుక్రీస్తు పునరు ద్ధానం యొక్క ప్రాముఖ్యత గురించి, దాని విశిష్టత, అవ సరత గురించి సంఘస్తులకు సంఘ కాపరులు బోధిం చారు. మరణాన్ని జేయించిన యే సు క్రీస్తు వారు ఆరో హణుడై పరలోకంలో తండ్రి కుడి పారిశ్యమున కూ ర్చుని మన కొరకు విజ్ఞాపన చేస్తున్నట్లు తెలిపారు. ఏసు క్రీస్తుని రక్షకుడుగా అంగీకరించి బాప్తిస్మం తీసుకుని ఆయన కొరకు నిరీక్షణ కలిగి జీవిం చితే ఆయన రాకడ లో ఎత్తబడి పరలోక రాజ్యములో ఆయన తోడు కూడా మనం ఉంటామని సంఘ కాపరులు విశ్వాసులకు బోధి ంచారు. ఈ సందర్భంగా సంఘస్తులు ఆలపించిన పున రుద్ధాన స్తుతి గీతాలు సంఘస్తుల ను ఎంతగానో ఆకట్టు కున్నాయి. అనంతరం సంఘాలలో ఈస్టర్ డే సందర్భ ంగా ప్రేమ విందు జరిగినవి. మండలంలోని పసుకు దురు గ్రామం లోని కృపామయిని ప్రార్థన మందిరంలో బ్రదర్ కేసి కోటేశ్వరరావు దైవ సందేశాన్ని అందించారు. టంగుటూ రు న్యూ లైఫ్ ప్రార్థన మందిరంలో దై వజను లు సుదర్శన్ బాబు దైవ సందేశం అందించారు, టంగు టూరు లోని ఎరుషలేము ప్రార్థన మందిరం. బ్రదర్ అండ్ అసెంబ్లీ, క్రీస్తు సంఘం, ఏజీ చర్చ్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రార్థన మందిరాలలో దైవ సేవకులు ఈస్టర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నేడు ఆంజనేయ స్వామి తిరునాళ్ల



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ సువర్చలా సమేత శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి 54వ తిరునాళ్ల వార్షికోత్సవం సోమవారం నిర్వ హించుచున్నట్లు ఆలయ కమిటీ తెలి యజేశారు. అందులో భాగంగా ఏర్పా ట్లు పూర్తి అయినట్లు నిర్వాకులు తెలి పారు. దేవాలయకు రంగులు వేయడం, ప్రసన్నాంజనేయ స్వామి దర్శనం నిమిత్తం క్యూ లైన్లు ఇనుప కమ్మీలతో ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 6 గంటల 30 నిమిషాలకు విగ్నేశ్వర పూజ, పుణ్యాహ వాచనము, మహాన్యాస పూర్వక ఏకా దశ, రుద్రాభిషేకం, 9 గంటల 30 నిమిాలకు స్వామివారి అలంకరణ, 10 గంట ల 30 నిమిషాలకు స్వామివారికి లక్ష తమలార్చన పూజ ప్రారంభం అవుతు ంది. మధ్యాహ్నం రెండు గంటలకు స్వామివారికి మహా నైవేద్యం ప్రసాద విని యోగం నిర్వహించడం జరుగుతుం దని అర్చక స్వాములు తెలిపారు. తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా మహిళలు పొంగళ్ళ చేసి మొక్కులు తీర్చుకు న్నారు.

## బీసీల సంక్షేమం-రక్షణ చట్టమే కూటమి ధ్యేయం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వెనుకబడిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా,రక్షణ చట్టంతో భరోసా కల్పించడంలో తెలుగుదేశం,బిజెపి, జనసేన కూటమి ముందుకు సాగుతున్నదని వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీ సదస్సు నిర్వహించారు.సదస్సుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీసీ నాయకులు వాకా శేషుబాబు అధ్యక్షత వహించారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని సార్వత్రిక ఎన్నికలలో ఎన్ డి ఏ కూటమిప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అందిస్తామని తెలిపారన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ ను వైసిపి ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతం తగ్గించటం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 34 శాతం అమలు చేయడం జరుగుతుందని కూటమి నాయకత్వం తెలిపిందన్నారు. తక్కువ జనాభాతో ఎన్నికలలో పోటీ చేయలేని వర్గాలకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇస్తారని మల్లికార్జునరావు పేర్కొన్నారు. జయహో బీసీ



కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు బీసీ డిక్లరేషన్ ప్రకటించడం హర్షనీయమన్నారు.రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నక్కా ఆనందబాబును,ఎంపీ అభ్యర్థి అయిన తెన్నేటి కృష్ణ ప్రసాద్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి,తద్వారా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా బీసీ వర్గాలు అకుంఠిత దీక్షతో పనిచేయాలని ఆయన కోరారు. సమావేశంలో వాకా శేషుబాబు,రాయనప్రసాదరావు, దీపాల శివప్రసాద్,పులిమి డోలా శివకుమార్,అనగాని ఏడుకొండలు ప్రసంగించారు.సమావేశంలోమండల పరిధిలోని బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కారుతో ఏపీలో పారిశ్రామిక అభివృద్ధి బీజేపీ ఏలూరి రామచంద్రారెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఏపీ ఎన్నికలను ఉద్దేశించి విలేకరులతో మాట్లాడిన ఆయన.. ఏపీలో ఎన్డీయేను అధికారంలోకి తీసుకొస్తే..



రాష్ట్రాన్ని అభి వృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే అభివృద్ధి సాధ్యమన్న ఆయన.. కేంద్ర, రాష్ట్రాల్లో ఒకటే ప్రభుత్వాలు ఉంటే ఎటువంటి తారతమ్యం లేకుండా దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఏపీలో పారిశ్రా మిక అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.. ఇప్పటికే రాష్ట్రానికి పెట్రో కెమికల్ ప్రాజెక్టుతో పాటు.. కాకినాడ సెజ్ లో భారీ బల్క్ డ్రగ్ యూనిట్ కు, అలాగే రూ. 80 వేల కోట్లతో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల ను కేంద్రం మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ మూడు ప్రాజెక్టులు పూర్తయి తే రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని డాక్టర్ ఏలూరి వెల్లడించారు.. అధికారంలోకి వస్తే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేసేలా ప్రధాని మోదీ గారి ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణాత్మక ఇండస్ట్రియల్ పాలసీని తీసుకొచ్చి పెద్దఎత్తున ఇండస్ట్రీలను తెస్తామని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే.. సులభంగా రాయితీలు వస్తాయని.. ఇది చిన్న పరిశ్రమ(MSME)లకు ఎంతో తోడ్పాటు అవుతుందని ఏలూరి తెలిపారు. మరోవైపు పశ్చిమ ప్రకాశం జిల్లా కూడా అభివృద్ధిలో పరుగులు పెడుతుందని జోశ్యం చెప్పిన ఏలూరి.. జిల్లాలో ప్రధానంగా నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించే చర్యల్లో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని.. నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇస్తామని తెలిపారు.. అలాగే పశ్చిమ ప్రకాశంలో డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులకు ఆస్కారం ఉందన్న రామచంద్రారెడ్డి.. ఆ దిశగా ముందుకు వెళతామన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని 974 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతాన్ని వైకాపా ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించిన ఆయన.. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం అంటూ కాలయాపన చేసిందని దుయ్యబట్టారు. ఏపీ అభివృద్ధి కావాలి అంటే.. ఎన్డీఏ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## వెనుకబడిన తనాన్ని రూపుమాపేందుకు సమిష్టిగా కృషి చేద్దాం





కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో మారుమూల ప్రాంతమైన కనిగిరి నియోజకవర్గం వెనుకబాటు తనాన్ని పారద్రోలేందుకు ప్రవాస నియోజవర్గ ప్రజలందరూ సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి కనిగిరి అసెంబ్లీకి పోటీ చేస్తున్న తనను పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు విజయం చేకూర్చే విధంగా ప్రతి ఒక్కరు ఆశీర్వాదాలు ఇవ్వవలసిందిగా కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆదివారం పూణేలో కనిగిరి నియోజకవర్గం నుంచి వలసలు వెళ్లిన వారితో మమేకమై ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు ఏళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త రూపు రేఖలు తీసుకు రావడం జరిగిందన్నారు. అదేవిధంగా కనిగిరి నియోజకవర్గం ప్రజలు త్రాగునీ రు, సాగునీరు, ఉపాధి లేక జీవనోపాధికోసం దూర ప్రాంతానికి వచ్చి జీవించడం ఎంతో బాధను కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజవర్గ ప్రజలు సుదీర్ఘకాలం నుంచి ఎదురుచూ స్తున్న వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అహర్నిశలు కృషి పూర్తి చేసి కోరికను సాకారం చేసారని తెలిపారు .త్వరలో ఈ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గం కూడా సుభిక్షం అవుతుందని చెప్పారు తద్వారా వలసలకు ఫుల్ స్టాప్ పెట్టవచ్చన్నారు. వాస్తవాలు గుర్తించి మే లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పూణ ప్రాంతంలో జీవనం గడుపుతున్న వారందరూ ఎన్నికల రోజుకు తమ స్వ గ్రామాలకు వచ్చి ఓటు వేసి వేయించి తమ మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్ర దేశ్ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారా యణ రెడ్డి, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పి టీసి మేకల శ్రీనివాస్, వైసీపి నాయకులు పాలుగుల్ల మల్లిఖార్జునరెడ్డి ,ముత్యాల నారాయణరెడ్డి, ఇండ్ల బాలయ్య, గట్లా విజయభాస్కర్ రెడ్డి, కె.రామిరెడ్డి, షేక్ బుజ్జి, మేకల బాలు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## భారీగా మెజార్టీతో ఉగ్రను గెలిపించాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఉగ్ర ఆదేశాల మేరకు 8వ రోజు మండలంలోని కండ్రిక గ్రామంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు గురించి డోర్ టూ డోర్ తిరిగి ప్రజలకు అవగాహనా కల్పించటం జరిగింది. అంతే కాకుండా త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇక్కడ శాసనసభ్యులు అభ్యర్థి డా.ఉగ్ర నరసింహ రెడ్డికి ఒక ఓటు, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఒక ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ టీడీపీ నాయకులతో కలిసి మండల టీడీపీ నాయకులు పాల్గొనటం జరిగింది.

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: వేమూరు మండల పరిధి గ్రామాల్లోని క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ పండుగను ప్రత్యేక ప్రార్థనలతో నిర్వహించారు.స్మశాన వాటికలోని సమాధుల వద్ద పాస్టర్లు మృతి చెందిన వారి పేరున ప్రార్థనలు జరిపి చర్సీ లలో పండుగ ప్రత్యేకతను తమ ప్రసంగాల ద్వారా తెలిపారు.క్రీస్తు గితాలాపనలను ఆలపించారు.స్మశాన వాటికల ప్రాంగణాలను సమాధులను విద్యుత్ దీపాలు,పూలమాలలతో విశేషంగా అలంకరించారు. భట్టిప్రోలు మండలంలో కూడా ప్రతి గ్రామంలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు.

## ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించుకుందాం



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. బాబు ఘూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది అన్నారు. నియోజవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే ఉగ్ర నరసింహా రెడ్డిని కనిగిరి ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, మార్నేని రామకృష్ణ, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్. గౌస్ బాషా, పువ్వాడి వెంకటేశ్వర్లు( బెంగుళూరు), మద్దిశెట్టి రమాదేవి, సంధాని, దేవరపు మాల్యాద్రి పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ డే వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏసుక్రీస్తు పునరుత్థానుడు అయ్యేను. గుడ్ ఫ్రైడే రోజున మరణించిన యేసుక్రీస్తు సజీవంగా లేచి పునరుత్థా నుడైన రోజుని ఈస్టర్ పండు గగా క్రైస్తవులు కొనియాడతా రనీ ఆర్‌సిఎం చర్చి ఫాదర్ ఏ.జాన్ అన్నారు. శనివారం అర్ధరాత్రి జరిగిన ప్రార్ధనలో ఆయన సందేశం ఇస్తూ క్రీస్తు పునరుత్థాడు కావడం వలన సమస్త మానవాళి పాపము లపై విజయం సాధించారని, అలాగే మరణంపై అంధ కార శక్తి అయిన సైతానుపై విజయం సాధించారన్నారు. ఈ విజయం కేవలం ఏసుక్రీస్తు సాధించిన విజయం మాత్రమే కాదని ఇది సమస్త మానవాళి సాధించిన విజయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కన్య స్త్రీలు పీటర్, ఫిలో అఖిల, శిరీష, ఉపదేశి జయన్న, గుడిపెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## ప్రజాగళం సభకు ఎమ్మార్పీఎస్ మద్దతు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురంలో జరిగిన చంద్రబాబు ప్రజాగళం రోడ్ షో కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఎంఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎన్డీఏ కూటమికి మద్దతు తెలుపుతూ కార్యకర్తలు సభలో పాల్గొనడం జరిగింది. ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఉత్సాహం చూసినటువంటి చంద్రబాబు టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన మొదటి సమావేశంలోని ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేసి మాదిగ మాదిఉపకలాలకు అంబేద్కర్ కోరుకున్న సామాజిక న్యాయం అందిస్తానని పార్టీని గెలిపించుకునే బాధ్యత మాదిగ జాతి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ అన్ని కులాలకు సామాజిక న్యాయం అందించే ఏకైక పార్టీ టిడిపి పార్టీని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోరటి ఆనంద్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు పందిటి కాశీరావు మాదిగ, మార్కాపురం ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపూర్ పోలయ్య మాదిగ, ఎంఎస్పి నాయకులు గర్నపూడి వినయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాపయ్య మాదిగ, ఎమ్మెస్పి నాయకులు పల్లె పోగు దానయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ టౌన్ నాయకులు మామిళ్ళ మేషప్ మాదిగ, ఎంఎస్పి నాయకులు సింగపోగు శ్యామ్ మాదిగ, ఎంఆర్పిఎస్ మండల నాయకులు పల్లె పోగు సామ్యూల్, ఎంఎస్ఎఫ్ నాయకులు ప్రశాంత్ మాదిగ, సీమోను మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు శాలెం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసోసియేట్ ఉమామహేశ్వరరావు కు అభినందన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన చీదేళ్ల ఉమామహేశ్వరరావు స్టేట్ బ్యాంక్ లో సీనియర్ అసోసియేట్ గా పనిచేస్తూ శనివారం ఉద్యోగ విరమణ గావించారు.ఈయన 2008లో భారతీయ స్టేట్ బ్యాంకు ఉద్యోగంలోప్రవేశించి మొదటగా గురజాల,కృష్ణా జిల్లా విజయవాడలోని గవర్నర్ పేట,నెమలి,కంచికచర్ల, భట్టిప్రోలు రేపల్లె బ్రాంచీలలో పనిచేశారు.ఈయన 2008కి ముందు ఆర్మీలో పనిచేసే రిటైర్ అయ్యారు.అనంతరం ఎస్బిఐ లో చేరారు.ఈయన ఉద్యోగ విరమణ సందర్భంగా రేపల్లె హెడ్ ఆఫీస్‌లో వీడ్కోలు సభను ఏర్పాటుచేసి ఉమామహేశ్వరరావు దంపతులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దొంతు ఉమామహేశ్వర రావు,ఆర్ ప్రేమ్ కుమార్, మణికంఠ,నీలా శ్రీనివాసరావు, స్వామి, మరియు స్టేట్ బ్యాంక్ పాత సిబ్బంది తోపాటు ఉమామహేశ్వరరావు మిత్రులు బొలిశెట్టి శ్రీనివాసరావు, తమ్మన సుబ్బారావు,తూనుగుంట్ల ఈశ్వరుడు,కౌతరపు జిన్నా, మేడూరి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు కుంచె, శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్తా మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రైజ్‌లో అట్టహాసంగా వీడ్కోలు వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నందు నేడు విద్యార్థులు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాలల కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా కళాశాలల విచ్చేసి ప్రారంభించారు. చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు ఫోటో గ్యాలరీని సందర్శించి అనంతరము జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సాయి ప్రకాశం కళాశాల ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థులు ఫేర్‌వెల్ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు తమ సీనియర్స్ అయిన నాల్గొవ సంవత్సరము విద్యార్థులను కార్యక్రమానికి ఆహ్వానించిన తీరు అందరిని అలరించింది. విద్యార్థులు వారి విభాగాలకు చెందిన విద్యార్థుల ఫొటో గ్యాలరీ ఆవిష్కరించిన తీరు అందరిని అలరించింది. సీనియర్ విద్యార్థులు వారి అనుభవాలను అందరితో పంచుకుంటూ భావోద్వేగానికి గురి అయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి కళాశాలల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ నాల్గొవ సంవత్సరము విద్యార్థులకు తమ కళాశాలలో ఇప్పటికే 75శాతం (రిజిస్టర్ అయిన వారిలో ) విద్యార్థులకు ఉద్యోగాలను కల్పించినట్లు, తృతీయ సంవత్సరంలో ఉన్న విద్యార్థులకు కూడా ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలియచేశారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులే స్వయముగా నిర్వహించటం వలన వారిలోని ఐక్యత, స్కిల్స్, సీనియర్స్ ద్వారా వారి అనుభవాలను తెలుసుకొనేందుకు ఎంతగానో దోహత పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని విజయవంతము చేశారు.

## కోరిన కోరికలు తీర్చే తల్లి లక్ష్మి అమ్మవారు



దర్శి, మేజర్‌న్యూస్: కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం నిదానం పాటి శ్రీలక్ష్మి తిరుపతమ్మ అమ్మ వారు అని భక్తులు ప్రగాఢ నమ్మకం. చింతలపాలెం వద్ద నిదానం పాటి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజ లు నిర్వహించారు. మహిళలు పొంగళ్ళు పెట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. జడ్పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె కోడలు నందిని స్వామి వారి దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు.

## ప్రజాగళంకు తరలి వెళ్లిన నాయకులు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో ఆదివారం జరిగిన "ప్రజాగళం" బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు పిట్టలవానిపాలెం మండలం నుంచి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అఫ్జల్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సౌపాటి,బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఖసిం,నిజాం,రజాక్,మీరా,సైదా,రహీం, అన్వార్ పిట్టలవానిపాలెం మండలం, సంగుపాలెం గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి, సీనియర్ నాయకులు జాలాది లోకారాజ్యులు అధ్యర్యంలో అశేషంగా బయలుదేరిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వీరిలో బర్మా పౌలు, బర్మా రాజారత్నం, దిలీప్, పీటర్ పాల్, జి. బాబు రావు, బి. సీమియోను, రవి, జగజీవన్, అయినంపూడి సాంబ శివరావు, నరజాల శ్రీను మరియు తదితరులు బైకు ర్యాలీ వాహనాలు వాహనాలు ఆటోలలో భారీగా తరలి వెళ్లారు.

# తెదేపాను గెలిపిద్దాం... ఆగిపోయిన నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగిద్దాం

అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ముంపు గ్రామాల సమస్యల పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మణికేశ్వరం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ రెండవ రోజు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా శ్రీ గంగా భ్రమరాంబా సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం, బాల త్రిపుర సుందరి దేవి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక మహిళలు గుమ్మడికాయతో దిష్టి తీసి హారతులు ఇచ్చి ప్రచారానికి స్వాగతం పలికారు. స్థానిక మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన నష్టాన్ని, తెదేపా ప్రభుత్వం రాగానే చేయబోయే సంక్షేమం అభివృద్ధి గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి సంక్షేమ ముసుగులో ప్రజల సొమ్ము దోచుకుంటూ వైసిపి నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాల వ్యాపారాలు ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువత భవిత కోసం ప్రజలకు అప్పులతో కూడిన సంక్షేమం కాకుండా సంపద సృష్టించి తద్వారా మరింత సంక్షేమాన్ని అందించే విధంగా ఉండాలనేది కూటమి లక్ష్యం అన్నారు. అందుకు గాను మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరవేసి ఆగిపోయిన అద్దంకి నియోజకవర్గం అభివృద్ధిని మరల పూర్వ వైభవం దిశగా కొనసాగిద్దామని తెలిపారు. గత తెదేపా ప్రభుత్వంలో మణికేశ్వరం గ్రామంలో పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు.గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామమైన మణికేశ్వరం ఎస్సీ కాలనీవాసులకు ఐదు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ నివేశన స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే నివేశన స్థలాలతో పాటు గృహాలను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. నాడు సామాజిక సర్వేలో మైనర్లుగా ఉండి ప్రస్తుతం మేజర్ అయిన ప్రతి ఒక్కరికి నివేసిన స్థలాలు అందేలా కృషి చేస్తానన్నారు. గతంలో చాలాసార్లు మణికేశ్వరం గ్రామంలోని శివాలయాన్ని దర్శించుకోవడం జరిగిందని కానీ గుండ్లకమ్మకు ఈ పరిస్థితి వస్తుందని ఏనాడు అనుకోలేదన్నారు. తెదేపాయంలో చేపల వేట ద్వారా జీవనం సాగించే ఎస్సీ ఎస్టీ జాలర్లకు 90శాతం రాయితీపై మోపెడ్ మూడు చక్రాల, 4 చక్రాల వాహనాలను అందించి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించామన్నారు. నాడు ప్రభుత్వమే గుండ్లకమ్మ నదిలో చాప పిల్లలను విడుదల చేసి నిషేధ సమయంలో ఆర్థికంగా చేయూతను అందించటం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం గుండ్లకమ్మలో నీరు లేని కారణంగా జాలర్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయి నాలుగు సంవత్సరాలు గడిచిన మూడు గేట్లు ఏర్పాటు చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. తెదేపా అధికారం చేపట్టగానే రెండు నెలల వ్యవధిలోనే గేట్లు ఏర్పాటు చేసి సాగునీరు త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామన్నారు. నాడు ఇసుక డ్రేజర్ గుండ్లకమ్మ నది పరిధిలో ఉండటానికి వీలులేదని ఊర్లలో నీరు ఇంకిపోతాయని హంగామా చేసిన నేతలు నేడు నదీ గర్భాన్ని గుల్ల చేస్తుంటే మిన్న కుండటం దేనికి సంకేతమో గ్రామ ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

నాడు రైతులకు జలసరి బోర్లు, సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించి వెన్ను దన్నుగా నిలిచామని అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా చర్మ, డప్పు కారుల, వద్ధాప్య, ఒంటరి మహిళ, వితంతు, వికలాంగ, మత్స్యకార పింఛన్లను మంజూరు చేసామన్నారు. దశాబ్దాల కాలం నుండి రవాణాకు సరైన రోడ్డు మార్గం లేని మణికేశ్వరానికి పూర్వపు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో తారు రోడ్డు మంజూరు చేయించి నిర్మించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్యానికి అయ్యే పూర్తి ఖర్చును అందించిన విషయాన్ని సందర్భంగా తెలియజేశారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప వైకాపా ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు.

- అధికారంలోకి రాగానే ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తా
- సంక్షేమ ముసుగులో ప్రజల సొమ్ము దోచుకుంటున్న వైసీపీ
- గడిచిన ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో చేసిన అభివృద్ధి శూన్యం
- మణికేశ్వరం శివాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొట్టిపాటి









## టిడిపిలోకి భారీగా కొనసాగుతున్న చేరికలు





కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాలూరు గ్రామానికి చెందిన వల్లంరెడ్డి చంద్రారెడ్డి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి, కందుకూరు నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరె వినోద్ కుమార్ రెడ్డి, నాయకులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, అల్ల హరికృష్ణరెడ్డి, గోనుగుంట వీరబ్రహ్మం, బుస్సారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాదెళ్ల వెంకట సుబ్బారావు, రావుల రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వీరేపల్లి నుంచి...**

ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎస్టి కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో, నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో కండువాలు కప్పుకోగా నాగేశ్వరరావు వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు.

కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కంరాజు నరేష్, నాయకులు సుధాకర్ వర్మ, కాకర్లపూడి నాగరాజు, గొల్లపూడి సత్య ప్రభాకర్ ఎండ్లూరి



సాతనియల్, కుమ్మరి రవి, దొనెంపూడి నరసింహం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**కరేడు నుంచి...**

ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని పొర్లుకట్ట సంఘంలో పలువురు ఎస్టి కుటుంబాల వారు పోలుబోయిన శ్రీనివాసులు, మల్లవరపు వెంకటరావు ఆధ్వర్యంలో ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాబోయే ప్రభుత్వంలో పొర్లుకట్ట సంఘంలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని, ఎవరికి ఏం అవసరం వచ్చినా తనను నేరుగా కలవచ్చుని, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికేలా కృషి చేయాలని నాగేశ్వరరావు సూచించారు.

## ఇంటూరికి మద్దతు తెలిపిన జిల్లా విశ్వబ్రాహ్మాణ సంఘం



కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ను నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో విశ్వబ్రాహ్మణుల కోసం రాయితీపై పనిముట్లు, కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో విశ్వబ్రాహ్మణులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులంతా అంతా ఐక్యంగా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని నాగేశ్వరరావు కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు అగర సుబ్రహ్మణ్యం ఆచారి, ప్రధాన కార్యదర్శి పేట విజయ్ ఆచారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ వర్కింగ్ ప్రెసిడెంట్ భీమవరపు నీరజ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్కాట్ కుమార్ ఆచారి, జిల్లా కోశాధికారి కాపులురి కృష్ణమూర్తి ఆచారి, పుత్తూరు రామకృష్ణ, సుమన్ ఆచారి, శ్రీనివాస్ ఆచారి, రత్నమాచారి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొట్టిపాటికి సంఘీభావం తెలిపిన 17వ వార్డు ముస్లింలు, బోయలు



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పురపాలక సంఘ పరిధిలోని 17వ వార్డుకు చెందిన ముస్లింలు, బోయలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు సంఘీభావం తెలిపారు. వీరందరూ ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక వాహనాలలో వెళ్లి జొంతాళి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను కలిసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో జబ్బార్, మౌలాలి, సయ్యద్ మౌలాలి, సుభాని, మస్తాన్ వలి, ఇమ్రాన్, హసన్, నాగూర్ షరీఫ్, మస్తాన్, రహిమాన్, కాశిం, ప్రసన్న, మాధవ, చిన్న, నవీన్, ప్రసాద్ ఉన్నారు.





# నవరత్నాలతో నవమోసాలు



**మొదటి పేజీ తరువాయి** కోరారు.

బాపట్ల సభలో ఎక్కడ చూసినా తెలుగింటి ఆడపడుచులే కనబడుతున్నారు. నేను ఎక్కడికెళ్ళినా యువతే ఉంటున్నారు. యువత ఎక్కడ ఉంటే విజయం వారిదే. నేనెన్నో సార్లు బాపట్లకు వచ్చాను. కానీ నేడు ప్రజాగళాన్ని వినిపించేందుకు వస్తే బాపట్ల, మార్కాపురంలో బ్రహ్మరథం పట్టింది. ప్రజల స్పందన చూస్తుంటే నాకు గెలుపుపై ఏ మాత్రం అనుమానం లేదు. ఐదేళ్ళుగా రాష్ట్రానికి పట్టిన శని మే13 తో వదులుతోంది. ఈస్టర్ రోజు బాపట్లలో ఉండడం నా అదృష్టం. భారత రాజ్యాంగాన్ని రాసి మనకి హక్కులు ఇచ్చిన అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావు పుట్టింది మార్చిలోనే చంద్రబాబు చెప్పారు. బాపట్ల ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను నేను వ్యక్తిగతంగా అతని పని తీరును చూశాను. నేను సీఎంగా ఉన్నప్పుడు తొమ్మిదేళ్లుగా ఐపిఎస్ అధికారిగా నా దగ్గర పని చేశాడు. మంచి వ్యక్తి. నీతి నిజాయితీగా బతికి పది మందికి ఉపయోగపడ్డాడు. అందుకే వెతికివెతికి ఒక సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కృష్ణ ప్రసాద్‌ను నిలబెట్టాం. బాపట్ల ఎంపీగా కృష్ణ ప్రసాద్‌ను, ఎమ్మెల్యే నరేంద్ర వర్మను గెలిపించాల్సిన బాధ్యత బాపట్ల ప్రజలపై ఉందని స్పష్టం చేశారు.



## మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా...

మార్కాపురానికి నీరు ఇవ్వాలనే వెలిగొండకు భూమిపూజ చేశా. మేం ఉంటే 2020కే ఈ ప్రాంతానికి సాగునీరు వచ్చేది. వెలిగొండ పూర్తయితే 15 లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చేది. వెలిగొండలో పెండింగ్లో ఉన్న 20శాతం పనులు పూర్తి చేయలేకపోయారు. వెలిగొండ భూనిర్వాసితులకు పరిహారం ఇచ్చారా..? పూర్తి కాకుండానే ఆ ప్రాజెక్టును జగన్ ప్రారంభించారు. మేం అధికారంలోకి వచ్చాక పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తాం. రామాయపట్నం పోర్టుకు అన్ని అనుమతులు తెచ్చాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పోర్టు పనులు ఆగిపోయాయన్నారు. రూ.13 లక్షల కోట్ల అప్పు ఎవరు కడతారు..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. సంక్షేమ పథకాలను 1983లోనే ఎన్టీఆర్ ప్రారంభించారు. జగన్ నవ రత్నాల పేరుతో నవ మోసాలు చేశారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి రూ.100 దోచుకున్న జలగ ఈ ముఖ్యమంత్రి అని దుయ్యబట్టారు.

## బటన్ నొక్కింది ఎంత.. ప్రజాధనం బొక్కింది ఎంత

ఇప్పటి వరకు 15 సభలు పెడితే ప్రజల్లో విపరీతంగా స్పందన వచ్చింది. ఎన్డీఏ గెలుపు ఖాయమయ్యింది. వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోతుంది. 5 ఏళ్ల శ్రమకు, కష్టానికి మే 13 నుంచి చెక్ పెట్టబోతున్నాం. ప్రతి చోట ప్రజలు చర్చ చేయాలి. మీ పిల్లల భవిష్యత్ ను నా మీద నమ్మకం వదిలిపెడుతున్నారు. ఏడు, ఎనిమిదోవ తరగతి చదవే పిల్లల్లోను ఉత్సాహం ఉంది. బటన్ నొక్కా అని జగన్ రెడ్డి ప్రతి రోజూ రాగం పాడుతున్నారు. బటన్ నొక్కింది ఎంత.. జనం దగ్గర బొక్కింది ఎంత.. సమాధానం చెప్పే ధైర్యం ఉందా..?. ఒంగోలులో కొండేపి తప్పా అన్నింటిలోను జగన్‌ను గెలిపించినా ఒక్క పని అయినా చేశారా.. ఈ ప్రాంతంలో నీళ్లుంటే బంగారం పండించే రైతులున్నారు.. నాడు సమైక్యాంధ్రలో నీళ్ల కావాలని మీరు నన్ను అడిగితే వెలుగొండకు శంకుస్థాపన చేశాను. మళ్లీ దానిని నిర్వీర్యం చేసి కోర్టు లిటిగేషన్‌లో పెట్టారు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలన్నింటిని పరిస్కారం చేసి పనులు ముమ్మరం చేశాను. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికే నీళ్లు వచ్చి ఉండేవి. గోదావరి నీళ్లు నాగార్జున సాగర్‌కు తెచ్చి నదుల అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలి. జగన్ పాదయాత్రలో నెత్తి మీద చెయ్యి పెట్టి నిమిరాడు, ముద్దులు పెట్టడంతో ఐస్ అయ్యారు. ఇప్పుడు 5 ఏళ్లల్లో గుద్దులే గుద్దులు, బాదుడే బాదుడు, కేసులే కేసులు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయ్యి ఉంటే 15 లక్షల మందికి తాగు నీరు, 4 లక్షల ఎకరాలకు సాగు నీరు అందే ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తే డబ్బులకి కక్కుర్తితో కాంట్రాక్టర్‌ను మార్చి నాశనం చేశారు. 80 శాతం టీడీపీ పూర్తి చేస్తే 20 శాతం పూర్తి చేయలేని దద్దమ్మ మూడు రాజధానులు కడతానంటు న్నాడు. వెలిగొండను పూర్తి చేశాకే ఓట్లు అడుగుతానన్నాడు. రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు. మొన్న పరదాల చాటున వచ్చి రిబ్బన్ కట్ చేసి పారిపోయాడు. పూర్తి చేయని ప్రాజెక్టుకు బుద్దున్నోడు ఎవడైనా ప్రారం భోత్సవం చేస్తారా కానీ జగన్ చేశాడని ఎద్దేవా చేశారు.



## ముస్లింలను రెచ్చగొడుతున్నాడు

బీజేపీతో పొత్తుపెట్టుకున్నందుకు ముస్లింలను రెచ్చగొడుతున్నారు. పార్లమెంట్‌లో ముస్లింల బిల్లులు కేంద్రం ప్రవేశపెడితే అక్కడ మద్ధతు ఇచ్చి ఇక్కడ నాటకాలాడుతున్నారు. అబ్దులు సలాన్ని వేధించడంతో నలుగురు కుటుంబం సభ్యులు ఆత్మహత్య చేసుకునేలా చేశారు. ఉర్దూ రెండో భాషగా చేశాం. మైనార్టీ కార్పొరేషన్ పెట్టాం. హైదరాబాద్, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ పెట్టాం హైదరాబాద్‌లో హజ్ పెట్టాం. విభజన తరువాత కడప, విజయవాడలో హజ్ హౌస్‌లు కట్టాం. 30 వేల మంది ఆడబిడ్డలకు దుల్హాన్ పథకం ఇచ్చాం. విదేశీ విద్య అందించాం. కాని జగన్ రెడ్డి 5 ఏళ్లల్లో ముస్లింలకు ఒక్క పథకం ఇచ్చావా?. కూటమి మా కోసం కాదు ఈ రాష్ట్రం కోసం, ప్రజలు గెలవాలంటే ఈ కూటమి గెలవాలి. రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశారు. పిల్లల్ని చదివించుకోవాలి, రోడ్లు వేసుకోవాలి, ప్రాజెక్టులు కట్టాలి, తెలుగు గడ్డ మీద ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేయడం మా బాధ్యత. మనం రాతి యుగంలో ఉన్నాం స్వర్ణయుగం చేస్తాను. నేడు మీ అందరికి డ్రైవర్ గా ఉంటాను. మనకు కావాల్సింది కులం, మతం, ప్రాంతం కాదు. మన కులపోడు అని ఓటు వేస్తే కరెంట్ చార్జీలు పెంచకుండా మానేశాడా. మన మతం వాడు అని ఓటేస్తే వాళ్లకు మాత్రం లిక్కర్, నిత్యావసర ధరలు తగ్గించారా? సమర్ధుడు రావాలి, ప్రజలను ముందుకు తీసుకువెళ్లే నాయకత్వం కావాలి. హైటెక్ సిటిని కట్టాం, శంషాబాద్ ఎయిర్ పోర్టు, అవుటర్ రింగ్ రోడ్లు అని వేసేంది టీడీపీనే అని తెలిపారు. ఒంగోలు పుష్పాకు మీరు ఓటు వేస్తారా? చిత్తూరులోను మరో రెడ్‌శాండిల్ స్మగ్లర్‌ను పెట్టాడన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్ధి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, కొండేపి అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ డోల బాలవీరాం జనేయస్వామి, గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి, అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, చీరాల అభ్యర్థి ఎంఎం కొండయ్య, పర్చూరు అభ్యర్థి ఏలూరి సాంబశివరావు, వేమూరు అభ్యర్థి నక్కా ఆనంద్‌బాబు, అనగాని సత్యప్రసాద్, బాపట్ల అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, బాపట్ల ఎంపి అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, యర్రగొండ పాలెం అసెంబ్లీ అభ్యర్థి ఎరిక్షన్ బాబు, దర్శి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, సంతనూతలపాడు అసెంబ్లీ అభ్యర్థి బీఎన్ విజయ్ కుమార్, మాగుంట రాఘవరెడ్డి, దామచర్ల సత్య, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.




## తెలుగుదేశం, జనసేన సమన్వయ కమిటీ కోఆర్డినేటర్‌గా రవికుమార్



వేటపాలెం, మేజర్‌న్యూస్: పర్చూరు, చీరాల తెలుగుదేశం జనసేన పార్టీల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్‌గా చీరాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు పొగడదండ రవికుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఒక ప్రకటన విడుదల చేశారు. నియోజక వర్గాల పరిధిలోని తెలుగుదేశం జనసేన పార్టీల నేతలను సమన్వయం చేయడం ఉమ్మడి కార్యాచరణ పటిష్టంగా అమలు చేసేలా చర్యలు చేపట్టనున్నారు. ఉమ్మడి పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ఆయన కృషి చేయనున్నారు.

## కలెక్టర్ నుండి విశిష్ట అవార్డు అందుకున్న మార్కాపురం రాంభూపాల్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భగా ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ క్యాంపస్‌లో పేద విద్యార్థుల విద్యావాప్తి కొరకు విశేషసేవలు అందించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుండి ప్రశంసలు పొంది జిల్లా కలెక్టర్ నుండి విశిష్ట వ్యక్తిగా ఆవార్డు అందుకున్న సందర్భంగా మార్కాపురం రాంభూపాల్ రెడ్డిని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి సన్మానించారు.

## సొంత నిధులతో నీరు సరఫరా చేసిన బాలాజీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ వెంగాపల్లి గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి నీటి ఎద్దడి ఉందని ఆ గ్రామ పంచాయతీ వైసిపి ఇంచార్జ్ కస్తాల బాలాజీ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న బాలాజీ తన సొంత నిధులతో ట్యాంకర్ ద్వారా గత నాలుగు రోజుల నుంచి నీటి సరఫరా చేయిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కస్తాల బాలాజీకి గ్రామ ప్రజలు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కిచ్చం పల్లి, ఎలుకవారిపల్లి గ్రామాలలో కూడా నీటి ఎద్దడి లేకుండా మండల నాయకులు సహకారాలతో త్వరలో ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# అన్ని వర్గాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం: ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో వైసీపి నుండి టీడీపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. పామూరు పట్టణానికి చెందిన 8 కుటుంబాలు వైసీపి వీడి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో గురువారం టీడీపీలో చేరారు. పామూరు పట్టణానికి చెందిన ఎంపిటిసి సభ్యురాలు షేక్ నాసర్‌బి, 16 వార్డు సభ్యులు డాక్టర్ నాయబ్ రసూల్, 17వ వార్డు సభ్యులు పఠాన్ రఫీ, 13 వార్డు సభ్యులు సబీనా, 3వ సచివాలయం వాలంటీర్ సుభాని తోపాటు ఖదీర్, జిలాని, మీరావలి, రసూల్‌లు, టీడిపి పార్టీలో చేరారు. అలాగే వెలిగండ్ల బిసి కాలనీకి చెందిన 15 కుటుంబాలు వైసీపిని వీడి టీడీపిలో చేరారు. వైసిపి వీడి టీడీపిలో చేరిన వారికి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే తెదేపాతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపిని గెలిపిస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ ఉంటుందన్నారు. గత 5 సంవత్సరాలలో ఎన్నడూ చూడని అరాచకాలు, విధ్వంసాలు, కూల్చివేతలు, దోపిడీ, అక్రమాలతో రాష్ట్రంలో అలజడి సృష్టించారని అన్నారు. వైసీపికి ఓటు వేస్తే విధ్వంసానికి నాంది పలికినట్లేనని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రిపుల్ ఐటీ, నిమ్జ్, రైల్వే లైను నిర్మాణం, ఇంటింటికి త్రాగునీరు, వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి కృషి చేస్తానని చెప్పారు.

# చెట్టును ఢీకొన్న బైక్, ఒకరు మృతి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్‌పై ప్రయాణం చేస్తున్న ఇద్దరు యువకులు ఒక చెట్టును ఢీకొని ఒకరి మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన ఆదివారం వావిలేటిపాడు అడ్డరోడ్డు వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాపట్ల జిల్లా కొలిసిపాడు మండలం దేవాల రావూరు గ్రామానికి చెందిన అంగలకుర్తి అజయ్ కుమార్ పొగాకు బ్యాంనికి డ్రైవర్గా ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం జరుగుమల్లి పంచాయతీ పరిధిలో పంగులూరివారిపాలెం గ్రామంలో పనికి వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. అయితే రోజు మాదిరిగా పని నిమిత్తం టంగుటూరుకు వచ్చి సరుకులు తీసుకుంటూ వెళ్తూ ఉండే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే ఆదివారం తన మోటార్ సైకిల్‌పై అజయ్ కుమార్‌తో పాటు యేసు అనే యువకుడు ఇద్దరు కలిసి మోటార్ సైకిల్‌పై టంగుటూరుకు వెళ్తుండగా అజయ్ కుమార్ అదుపుతప్పి చెట్టును ఢీకొన్నాడు. దీంతో మోటార్ సైకిల్‌పై మోటార్ సైకిల్‌పై ప్రయాణం చేస్తున్న అజయ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. యేసు గాయాలు కావడంతో ఒంగోలు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జరుగుమల్లి ఎస్సై వి.వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలం చేరుకున్నారు ఎలా జరిగింది. వీళ్ళు ఎవరు వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిద్రమత్తులో వాహనాలు నడపరాదని అలాగే మద్యం సేవించి కూడా వాహనాలు నడపకూడదని తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలని ఎస్సై తెలిపారు.

# మండలంలో ఘనంగా ఈస్టర్ డే వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో గల ప్రార్థనా మందిరాలలో ఈస్టర్ డే వేడుకలను విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ సోదరులకు అత్యంత ప్రాముఖ్యమైన పర్వదినాలలో ఒకటైన ఈస్టర్ డేను ప్రార్థన మందిరాలలో సంఘ కాపరుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి ఒకరికొకరు ఈస్టర్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ప్రభువైన యేసుక్రీస్తు వారు మానవుల పాప పరిహారథం కొరకు సిలువలో ప్రాణం పెట్టి చనిపోయి మూడవ దినమున తిరిగి లేచిన సజీవుడైన ఏసుక్రీస్తు పునరుద్ధానం ప్రాముఖ్యత గురించి, దాని విశిష్టత, అవసరత గురించి సంఘస్తులకు సంఘ కాపరులు బోధించారు. మరణాన్ని జేయించిన యేసు క్రీస్తు వారు ఆరోహణుడై పరలోకంలో తండ్రి కుడి పారిశ్వమున కూర్చుని మన కొరకు విజ్ఞాపన చేస్తున్నట్లు తెలిపారు. ఏసుక్రీస్తుని రక్షకుడుగా అంగీకరించి బాప్తిస్మము తీసుకుని ఆయన కొరకు నిరీక్షణ కలిగి జీవించితే ఆయన రాకడలో ఎత్తబడి పరలోక రాజ్యములో ఆయన తోడు కూడా మనం ఉంటామని సంఘ కాపరులు విశ్వాసులకు బోధించారు. ఈ సందర్భంగా సంఘస్తులు ఆలపించిన పునరుద్ధాన స్తుతి గీతాలు సంఘస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం సంఘాలలో ఈస్టర్ డే సందర్భంగా ప్రేమ విందు జరిగినవి. మండలంలోని పసుకుదురు గ్రామంలోని కృపామయిని ప్రార్థన మందిరంలో బ్రదర్ కేసి కోటేశ్వరరావు దైవ సందేశాన్ని అందించారు. టంగుటూరు న్యూ లైఫ్ ప్రార్థన మందిరంలో దైవజనులు సుదర్శన్ బాబు దైవ సందేశం అందించారు. టంగుటూరులోని ఎరుషలేము ప్రార్థన మందిరం. బ్రదర్ అండ్ అసెంబ్లీ, క్రీస్తు సంఘం, ఏజీ చర్చ్ తోపాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రార్థన మందిరాలలో దైవ సేవకులు ఈస్టర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని జడ్పీటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని జమ్మలమడక, గ్రామపం చాయతీలో ఆదివారం వైసీపి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పార్టీల కు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు మడతల హాజరత్తమ్మ, సర్పంచ్ పాశం కొండయ్య, మూలే మాలకొండారెడ్డి, మండాది కృష్ణారెడ్డి, శ్రీహరి రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, సంగటి మహేంద్ర, వాగుపల్లి సర్పంచ్ ములే గోవిందరెడ్డి, గుడిపాడు సర్పంచ్ దామిరెడ్డి నాగేందర్ రెడ్డి, మార్తాల వెంకటేశ్వర్లు రెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, చిలకల శివరామిరెడ్డి, పోలక సిద్ధారెడ్డి, మన్నేపల్లి పేతురు, ఎస్కే మస్తాన్, కోటి యాదవ్, తిరుపతి నాయుడు, మితికాల తిరుపతయ్య, శ్రీనివాసులు, వీరయ్య,గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి కోసం తనయుడు ప్రచారం



పామూరు, మేజర్‌న్యూస్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నేతృతంలో మండలంలో జరుగుతున్న శంఖారావం సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు ఉగ్ర జయ్ సింహ రెడ్డి పాల్గొన్నారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచేందుకు వ్యాపారాలను సైతం పక్కనపెట్టి ప్రజాసేవ చేసేందుకు తన తండ్రి ఉగ్ర నరసింహ రెడ్డి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. తన తండ్రి ని రాబోయే ఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం రమణయ్య, ఉపాధ్యక్షులు కోలా కృష్ణమూర్తి, మహిళా అధ్యక్షురాలు సూరా గోవిందమ్మ, మండల మహిళా కార్యదర్శులు నల్లబోతుల జయమ్మ, ఆడుసుమల్లి జయమ్మ, సీనియర్ నాయకులు గోళ్ళ రమణయ్య, సుంచు రత్తమ్మ, దర్శి జయమ్మ, ఏలూరి నరసింహారావు, కొమ్మలపాటి రామయ్య, మల్లెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 50 కుటుంబాలు తెలుగుదేశంలో చేరిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేకి విధానాలను నచ్చక ఈరోజు సింగరాయకొండ మండలం కళికవాయ గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వివరాల్లోకి వెళితే సింగరాయకొండ మండలం కలికివాయి గ్రామానికి చెందిన గాంధీ చౌదరి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ చేరగా వారికి దామచర్ల సత్య పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ప్రతి ఒక్కరు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. భావితరాల భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామిని, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణతోపాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్ న్యూస్: కొరిసపాడు మండలం తిమ్మన్న పాలెం గ్రామానికి చెందిన ధర్మ వరపు ప్రసాద్ లక్ష్మీ దంపతుల కుమార్తె వివాహ కార్యక్రమాన్ని పుర స్కరించుకొని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరై వధువు మౌనిక ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఘనంగా పునరుత్థాన పండుగ వేడుకలు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలం లోని క్రైస్తవ సోదరులంత పునరుత్థాన పండుగ వేడుకలను ఆదివారం నాడు ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా గోపాని పల్లెలోని ఎస్పీజీ చర్చ్, కొమరోలు లోని ఆర్సిఎం చర్చ్, సీయోను మందిరం, క్రైస్ట్ చర్చ్ ఆయా మందిరాలలో క్రైస్తవ సోదరులంతా క్రీస్తు మరణించి తిరుగా లేపబడిన రోజైనా పునరుత్తాన పండుగను సంతోషంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్లు వాక్యోపదేశం సర్వలోక మానవ వాలి రక్షణార్థమై యేసుక్రీస్తు సిలువ మీద తన రక్తాన్ని చిందించి బలియాగంగా మరణించి లేఖన నెరవేర్పుగా మూడవ రోజు అయిన ఆదివారం నాడు తీరుగా లేపబడిన విధానాన్ని పునరుత్థాన పండుగగా జరుపుకుంటామని భక్తులకు వివరించడం జరిగింది. అందుకే ప్రతి ఒక్కరూ మృత్యుంజయుడైన క్రీస్తును పోలి నడుచుకోవాలని ఆయన జననం మరణం మృత్యుంజయత అన్ని మానవవాళి కోసమేనని, అది గుర్తుంచుకొని పాపాలను వదిలి క్రీస్తుకు సమీపంగా జీవించాలని, ఆజ్ఞాతి క్రమమే పాపమని, పాపము వలన వచ్చు జీతము మరణము అని తెలియజేశారు. అలాగే క్రీస్తు లేచెను హల్లెలూయ,నిజముగా లేచెను





హల్లెలూయ అంటూ ఇంటింటికి తిరిగి క్రీస్తు పునరుత్థాన సందేశాన్ని తెలియజేసి, పునరుత్థాన పండుగ వేడుకలను క్రైస్తవ సోదరులంతా ఘనంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో ఫాదర్లు రెవరెండ్ బీజేపీ జయానందం, బైళ్ళ రమేష్, జోసెఫ్ ,కిషోర్, ఆయా చర్చి సంఘ కాపరులు, క్రైస్తవ సోదరులు అందరూ పాల్గొని క్రీస్తు మృత్యుంజయుడైన పునరుత్థాన పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## 3వ రోజు ఎన్నికల ప్రచారంలో ముత్తుముల సతీమణి పుష్పలీల

గిద్దలూరు, మేజర్ న్యూస్ : గిద్దలూరు టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపే లక్ష్యంగా గిద్దలూరు పట్టణంలో ప్రచారం ముమ్మరంగా



కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 3వ రోజు ముత్తుముల సతీమణి పుష్పలీల  పట్టణంలోని రాచర్ల రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఇంటింటికి తిరిగి టీడీపీ జనసేన బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ రెడ్డి గారికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని, గతంలో  శాసనసభ్యునిగా ఉన్న సమయంలో గిద్దలూరు పట్టణంలో ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. గిద్దలూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకుడైన అశోక్ రెడ్డి గారిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శిం చారు. కొరిసపాడు గ్రామానికి చెందిన షేక్ కాశిం గుండెకు శస్త్ర చికిత్స చేయిం చుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్నాడు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలో పక్షవాతం బారిన పడిన ఈర్ల కోటేశ్వరమ్మ మరియు అనారోగ్యంతో బాధపడుతున్న కొమ్మరి గాలిబ్ సాహెబ్ ను వారి నివాసాలకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబ్ చేశారు.

## దూదేకులు వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేయాలి

### - ఎమ్మెల్యే గా మీ నాగార్జునను, ఎంపీ గా చెవిరెడ్డిని

### అత్యధిక మెజారిటీ తో గెలిపించండి

గిద్దలూరు, మేజర్ న్యూస్ : రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నుండి పోటీ చేస్తున్న మీ కుందూరు నాగార్జున రెడ్డిని అత్యంత భారీ మెజారిటీ తో గెలిపించాలని గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి  అన్నారు. ఆదివారం గిద్దలూరు టౌన్ రంగారెడ్డి పల్లె రూట్ లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయం నందు జరిగిన దూదేకుల ఆత్మీయ సమావేశం లో కుందూరు నాగార్జున రెడ్డి



పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసే వైసీపీ ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి తీసుకురావాలన్నారు.గిద్దలూరు అభ్యర్థి గా పోటీ చేస్తున్న నన్ను మీ నాగార్జున రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని నాగార్జున రెడ్డి అభ్యర్థించారు.సంక్షేమ పథకాలు లబ్ది పొందిన లబ్ధిదారులు జగనన్న కు వైసీపీ ప్రభుత్వంకి అండగా ఉండాలన్నారు.  వైసీపీ పాలనలో మంచి జరిగింటేనే మమ్మల్ని ఆశీర్వదించమని  కోరుతున్నామన్నారు. అనంతరం పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, దూదేకుల సంఘం సభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,దూదేకుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిని కలసిన విభిన్న ప్రతిభవంతులు

దర్శి, మేజర్ న్యూస్ : దర్శి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త లలిత్ సాగర్ విభిన్న ప్రతిభ వంతులు మర్యాద పూర్వకంగా కలిశారు. నరసరావుపేట లోని టిడిపి ఎమ్మెల్యేఅభ్యర్థి గా పోటీ చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ ని టిడిపి రాష్ట్ర దివ్యాంగుల విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సందు వెంకటరావు నియోజకవర్గ అధ్యక్షుడు పూసల ఓపయ్య ఎనుముల ఏడుకొండలు కాంట్రాక్టర్ రమణయ్య కలసి అభినందనలు తెలిపారు. లక్ష్మి కి దివ్యాంగుల సమస్యలు ను తెలియచేసినట్లు తెలిపారు.గెలిచిన తర్వాత మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారాని తెలిపారు.



# మా మద్దతు ఆమంచికే

## - వడ్డెర సంఘ సభ్యులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పందిళ్ళపల్లిలోని మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ ఇంటి వద్ద సంపూర్ణ మద్దతు ప్రకటించిన వడ్డెర సంఘం నాయకులు ఆంధ్రప్రదేశ్ మహిళా వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లెము అంజమ్మ మాజీ ఎంపీటీసీ వేటపాలెం, రాష్ట్ర వడ్డెర సంఘం యువ నాయకులు మల్లెల శీను, కొంతమంది ప్రజలు ఆమంచి కృష్ణమోహన్ వచ్చే నెలలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా అయినా ఎన్నికలలో పోటీ చేస్తే మా మద్దతు ఉంటుందని వారిని కలిసి తెలియజేసినారు. గతంలో చీరాల నియోజకవర్గ పరిధిలో ముఖ్యంగా వేటపాలెం



పంచాయతీలో అనేక కోట్ల రూపాయలతోటి ఆమంచి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమలు జరిగినాయి. గత ఐదు సంవత్సరముల నుండి ఎలాంటి అభివృద్ధి లేక అనేక ప్రాంతాలు వెనుకబడిపోయి ఇబ్బందులు పడుతున్నారని రేపు రాబోయే ఎలక్షన్లలో ఆమంచి కృష్ణమోహన్  చీరాల నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచినట్లయితే రాష్ట్రంలో చీరాల అభివృద్ధి పరంగా ముందుంటుందని వారు తెలియ జేసినారు. వేటపాలెం రైల్వే స్టేషన్ ఎదురుగా సంతరావూరు వెళ్లే రోడ్డు మార్గంలో గత 40 సంవత్సరముల నుండి ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్న బిద బిక్కి వారికి అన్యాయంగా అక్రమంగా తీసివేసినారని దాని గురించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నష్టపోయిన వారికి స్థలము ఇల్లు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేపిస్తారని ఆమంచి హామీ ఇచ్చి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం జడ్పిటిసి మండల తిరుమలా దేవి కూడా పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు

సిఎస్ పురం, మేజర్‌న్యూస్:  ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా స్వామివారికి దేవస్థానం అర్చకులు యం. సత్యనారాయణశర్మ యం.ప్రసాదుశర్మ ఆధ్వర్యంలో



పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి పూజలను నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం మహానైవేద్యం కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ,ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ పాములపాటి మాధవప్రసాద్, కె.వెంకటరావు,పలువురు భక్తులు,అర్చకబృందం,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైస్తవులకు అన్నదానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: క్రీస్తుదైవం యేసుప్రభువు శిలువ అయిన మూడవరోజును క్రైస్తవసోదరులు అతిపవిత్రంగా జరుకునే ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం మండలంలోని రెడ్డిగారిపల్లె గ్రామంలో ఎస్సీ కుటుంబాలకు పంచాయతీ సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి, ఉపసర్పంచ్



దుద్దుకూరి శ్రీనివాసులు యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ క్రైస్తవ సోదరులు అతిపవిత్రంగా జరుపుకునే పండుగలలో ఒకటైన ఈస్టర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ క్రైస్తవ కుటుంబాలకు పండుగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని తలపెట్టుకున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్, ఉప సర్పంచులకు ఎస్సీకుటుంబాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు క్రీస్తుప్రభువు దయ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ దుద్దుకూరి శ్రీనివాసులు యాదవ్, ఏ.శేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ పాఠశాలకు 9 మంది విద్యార్థులు ఎంపిక

**- శ్రీ సాయి నవోదయ కోచింగ్ సెంటర్ సాధించిన ఘనత**

మార్కాపురం, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా జరిగిన జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలో మార్కాపురం పట్టణంలోని శ్రీ సాయి నవోదయ కోచింగ్ సెంటర్ నుండి 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు నిర్వాహకులు పి.లక్ష్మీదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆదివారం వెలువడిన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నుండి చదివిన విద్యార్థులు 9 మంది సీట్లు పొందడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ ఏడాది జనవరి 20వ తేదీన రాసిన పరీక్ష ఫలితాలు నేడు విడుదల అయ్యాయని అన్నారు. కలుజువ్వలపాడు నవోదయ విద్యాలయం -2 నందు పశ్చిమ ప్రకాశం జిల్లాలోని 27 మండలాల నుండి 80 సీట్లు కేటాయిస్తారని అందులో 9 సీట్లు తమ కోచింగ్ సెంటర్ నుండి విద్యార్థులు అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది శ్రీ సాయి నవోదయ కోచింగ్ సెంటర్ నుండి అత్యధికంగా విద్యార్థులు నవోదయ విద్యాలయం సీట్లలో అధిక భాగం అర్హత సాధిస్తుంటారని లక్ష్మీదేవి తెలిపారు. ఈ కృషికి తమ కోచింగ్ సెంటర్‌లో పనిచేస్తున్న అధ్యాపకులకు, సీట్లు సాధించిన 9 మంది విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## జగన్ రెడ్డి మాయ మాటలను పింఛన్ దారులు నమ్మొద్దు

**- ఎమ్మెల్యే గొట్టిపాటి**

అద్దంకి, మేజర్ న్యూస్: జగన్ రెడ్డి మాయ మాటలను పింఛన్ దారులు నమ్మొద్దని, జగన్ మాయలో ప్రజలు పడొద్దని ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల వల్ల ఒకటవ తేదీన అవ్వ తాతలకు పింఛన్ ఇవ్వలేకపోతున్నామని, ఆలస్యం జరుగుతుందని అకస్మాత్తుగా జీవో వచ్చిందని సాక్షి పత్రికలో జగన్ రెడ్డి ఆవేదన చెందుతున్నట్లుగా కట్టు కథలను రాశారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం వద్ద అవ్వ తాతలకు పింఛన్లు ఇవ్వటానికి అసలు సొమ్ములే లేవని, ఎన్నికల కమిషన్ ఆదేశాలను సాకుగా చూపెడుతూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహా అయితే 40 లక్షల మందికి ఈ ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లను ఇస్తుందేమోనని, కానీ ప్రతి గ్రామానికి పట్టణంలో వార్డుకు ఒక సచివాలయం చొప్పున ఉన్నాయని గుర్తు చేశారు. ప్రతి సచివాలయంలో పది నుంచి 11 మంది సిబ్బంది చొప్పున రాష్ట్రంలో లక్షా 25 వేల మంది ఉన్నారన్నారు. ఒక్కొక్క ఉద్యోగి 40 మందికి ఇంటికి వెళ్లి వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేయలేరా అంటూ ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ వ్యవస్థ అందుబాటులో ఉండగా వారి ద్వారా వృద్ధాప్య పింఛన్లను పంపిణీ చేయకుండా దొంగ ఏడుపులు చేయడం వెనుక మర్మం ఏమిటని నిలదీశారు. వాలంటీర్లు వెళ్లి ఎలాగైతే వేలిముద్రలు తీసుకొని వృద్ధాప్య పింఛన్ అందజేసేవారో అదే విధంగా గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు అవసరమైతే ప్రజా ప్రతినిధులు కూడా ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేస్తారన్నారు. తక్షణమే గ్రామాలలో పట్టణాలలో ఉన్న గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సేవలను ఉపయోగించుకొని ఇంటికి వెళ్లి వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ డిమాండ్ చేశారు.



## ఉద్యోగవిరమణ సన్మానసభలో మూడికొండయ్య యాదవ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం స్థానిక రెహమాన్ కళ్యాణ మండపంలో జరిగిన మండలంలోని కొండబోయినపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేయుచున్న మూడి రమణయ్య సన్మాన కార్యక్రమంలో మండలంలోని వెంకటాయ చెరువు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, రియల్టర్ మూడి కొండయ్యయాదవ్ పాల్గొని సన్మానగ్రహీత రమణయ్య ను సన్మా నించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో చేరిన ప్రతిఒక్కరికి ఉద్యోగవిరమణ తప్పదని విధులపట్ల అంకితభావంతో పనిచేసి సమాజంలో అందరిమన్ననలు పొందిన మూడిరమణయ్య ఉపాధ్యాయునిగా ఆయన అందించిన సేవలు అభినందనీయమని అదేవిధంగా రానున్నకాలంలో సమాజసేవలకు ఉపయోగపడుతూ ప్రజలకు సేవలు అందించి సలహాలు సూచనలిస్తూ ప్రశాంత జీవితం సంతోషంగా గడపాలని కోరుకుంటున్నట్లు మూడికొండయ్య యాదవ్ అన్నారు.



# శాంతిభద్రతలకు నిలయం కొండేపి నియోజకవర్గం

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పచ్చని పల్లెలతో ప్రశాంతంగా ఉండే కొండేపి నియోజకవర్గాన్ని వైసీపీ ప్రభుత్వం ఘర్షణలకు నిలయంగా మార్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, కొండేపి నియోజకవర్గ యువ నాయకులు దామచర్ల సత్య తెలిపారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం కొండేపి నియోజకవర్గాన్ని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలతో అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ప్రశాంత కొండేపి నియోజకవర్గంలో దాడులు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణ పెంచి పోషించడమే కాకుండా అమాయకులపై అక్రమ కేసులు బనాయించి ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారని ఆయన తెలిపారు. మరలా నియోజకవర్గంలో ప్రశాంతత వాతావరణం ఏర్పడాలంటే తెలుగుదేశం పార్టీకిఓటు వేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికమించడమే కాకుండా ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కొండేపి నియోజకవర్గంలో డోల బాల వీరాంజనేయ స్వామిని మూడవసారి శాసనసభ్యులుగా గెలిపించుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే కొండేపి నియోజకవర్గ శాసనసభ్యునిగా డోల బాల వీరాంజనేయ స్వామికి, ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు సన్నీ బోయిన శ్రీనివాసులు నాయుడు, నాయకులు మించల బ్రహ్మయ్య, గాలి హరిబాబు, సుదర్శ ప్రసాదు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'కాలం' కలసొచ్చేది ఎవరికి.....?

**- 'మేరుగ' మెరిసేనా... - 'బి.ఎన్.'గట్టెక్కేనా....**

**- 'బూచేపల్లి కుటుంబం' పేరు నిలబెట్టేనా....**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ సంతనూతలపాడు నియోజకవర్గం రిజర్వ్వర్డు అయిననూ పోటాపోటీ కార్యక్రమాలతో హోరెత్తిస్తున్నారు. ఒకరు అధికార పార్టీ చేసిన సంక్షేమ పథకాలపై ఆదారపడి గెలుపు అదృష్టాన్ని పొందాలని ఆశిస్తున్నారు. మరొకరు ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకును కూడగట్టి తనదైన శైలిలో మలచుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలు పట్టును కోల్పోకుండా ముందుకు సాగుతూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వీరిలో కాలం కలసి వచ్చి అదృష్టం వరించి విజయఢంకా మోగించేది ఎవరని ఆసక్తి ప్రజలలో నెలకొంది.....





సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలో అధికార వైఎస్సార్‌పార్టీ నుంచి మేరుగ నాగార్జున అభ్యర్థిత్వం ఖరారు కావటంతో నాలుగు మండలాలు (సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి)ల్లోని ముఖ్యనేతలతో పరిచయాలతో మొదలు పెట్టి గ్రామస్థాయి పరిచయాలకు వడివడిగా అడుగులేస్తున్నారు. మేరుగ నాగార్జున ఇప్పటికే మంత్రిగా కొనసాగుతుండటంతో తాను అధికార హుందాతనాన్ని ఉపయోగించి ప్రజా సమస్యల పరిష్కారంలో దూసుకుపోవాలన్న ప్రయత్నం మొదలు పెట్టగానే ఎన్నికల కోడ్ అడ్డుగా నిలిచింది. దీంతో వైఎస్సార్ పార్టీ కేడర్‌తో అడుగులు వేయటం మొదలు పెట్టారు. కాని నేటి వరకు పూర్తి స్థాయి నాయకత్వ సహకారం లేక ఉన్న నాయకత్వం సమస్యల కొలిమిని సృష్టించటంతో వాటి పరిష్కారానికే తలమునకలవుతున్నారు. ప్రధానంగా చీమకుర్తి మండలంలో బూచేపల్లి కుటుంబం అండదండలతో రాజకీయ ఒడిదుడుకులను సరిదిద్దుకోవాలని చూచారు. కాని డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి దర్శి అభ్యర్థిత్వం ఖరారు కావటంతో బూచేపల్లి కుటుంబం చీమకుర్తి మండల కార్యకలాపాలకు ఆశించినంత అందుబాటులో లేకపోవటం జరుగుతుంది. దీంతో మేరుగ నాగార్జున చీమకుర్తి మండలంలోని గత మెజారిటీని కొనసాగించి బూచేపల్లి కుటుంబం పేరు నిలడేలా మేరుగ నాగార్జున విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేసేందుకు ముందుకెళుతున్నారు.

సంతనూతలపాడు నియోజకవర్గంలో 2009లో విజయం సాదించిన బి.ఎన్.విజయకుమార్ తదుపరి 2014లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్వల్ప ఓట్లు తేడాతో ఓటమి పాలైనారు. 2019లో చంద్రబాబు బి.ఎన్.విజయకుమార్‌పై ఉన్న నమ్మకంతో మళ్లీ అవకాశం కల్పించారు. కాని సంతనూతలపాడు నియోజకవర్గంలో విజయం సాదించలేకపోయారు. ఓటమి చెందినను పట్టువీడని విక్రమార్కుడిలా 2009 నుండి నేటి వరకు సంతనూతలపాడు నియోజకవర్గాన్ని బి.ఎన్.విజయ్‌కుమార్ అంటిపెట్టుకొని కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ అదిష్టానం పిలపు నిచ్చే పార్టీ కార్యక్రమాలను స్థానిక నాయకులు చే పట్టే కార్యక్రమాలకు పూర్తి సమయాన్ని కేటాయిస్తూ పర్యటనలు కొనసాగిస్తున్నారు. అధికార పార్టీపై ఉన్న అసంతృప్తి ప్రభుత్వ వ్యతిరేకతను అనుకూల ఓటు బ్యాంకుగా మార్చుకొని విజయం సాదిస్తానని ముందడుగు వేస్తున్నారు. ముఖ్యనేతలు, కార్యకర్తల సహకారం కొనసాగితే విజయం సాధ్యమేనని, ఐక్య కూటమిలో ఉన్న బిజేపి, జనసేన, టిడిపి నాయకులు ఆశిస్తున్నారు. ఈ ఇద్దరిలో విజయభావుటా ఎవరు ఎగురవేస్తారో అన్న రాజకీయ చర్చ జోరుగా సాగుతుంది.

## వాలంటీర్ల సేవలు నిలిపివేయటం దురదృష్టకరం

**వైయస్సార్సీపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్**

కందుకూరు , మేజర్‌న్యూస్ : వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్లను వాలంటీర్లు పంపిణీ చేయకుండా తన తొత్తుల ద్వారా ఆపించిన చంద్రబాబు నాయుడు దుర్మార్గుడని కందుకూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రకటనలో ఆక్షేపించారు. ప్రతి ఇంటికి వెళ్లి కులము మతము ప్రాంతము పార్టీ చూడకుండా అర్హులైన వారందరికీ మూడు వేల రూపాయల చొప్పున జగనన్న అందించిన వైయస్సార్ పెన్షన్ కానుకను ప్రతి నెల ఒకటవ తారీఖున వారి గడప ముంగిటకు వెళ్లి అందించిన వాలంటరీలను వారి సేవలను నిలిపివేయమని పచ్చ పార్టీలు వారి తొత్తు పార్టీలు వారి అనుకూల మీడియాలు వారి జేబు సంస్థలు ఎన్నో అడ్డంకులు సృష్టించారు అన్నారు.



## నైతిక విలువలే విద్యార్థి ఉన్నతికి సోపానం

**- ప్రముఖ వైద్యులు.డాక్టరు.బి.జవహర్.**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, నైతిక విలువలుల కలిగి ఉండాలని అప్పుడే విజయాలు సాధిస్తారని ప్రముఖ వైద్యులు, డాక్టరు.బి.జవహర్ పేర్కొన్నారు.




చీమకుర్తి పట్టణంలోని గాంధీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడులకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన డాక్టరు.బి.జవహర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపు తాయన్నారు. తల్లితండ్రులు పిల్లలకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతుందన్నారు. చదువుతో ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జి.రాజ్యలక్ష్మి, చలువాది రమేష్, శేషాద్రి, వీవర్స్ సొసైటీ చైర్మన్ ఆదినారాయణ, ఉపాధ్యాయులు రమేష్ కుమార్, ఆర్.సుబ్బలక్ష్మి, పి.నాగలక్ష్మి, యుటిఎఫ్ అధ్యక్షులు అక్బర్, అంబటి వీరారెడ్డి, ఏపిటిఎఫ్ అధ్యక్షులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ పొగతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతుంటే పట్టించుకోరా ?

## రాబోయే ప్రభుత్వంలో వెంటనే సమస్య పరిష్కరిస్తాం- ఇంటూరి నాగేశ్వరరావు





కందుకూరు, మేజర్ న్యూస్: కందుకూరు పట్టణంలోని గుర్రంవారిపాలెం ప్రాంతానికి సమీపంలో, ఇళ్లకు దగ్గరగా ఉన్న డంపింగ్ యార్డ్ నుంచి రెండు రోజుల నుంచి పొగ, దుమ్ము విపరీతంగా వస్తూ స్థానికులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు కాలుష్యంతో అల్లాడిపోతున్నారు.

కందుకూరు నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు , ఆదివారం ఉదయం డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడి వారి బాధలు విన్నారు. అక్కడినుంచి మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు.

తరచుగా ఇక్కడ చెత్త తగలబడుతుండడం వల్ల వచ్చే పొగతో ఈ ప్రాంత వాసుల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, ప్రస్తుతం డంపింగ్ యార్డ్ చుట్టూ ఇళ్లు ఎక్కువగా ఏర్పాటు కావడం వల్ల డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి పట్టణం వెలుపలకు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. చెత్త డంపింగ్ కు వేరేచోట స్థలం కేటాయించినా, ఇంకా ఎందుకు తరలించలేదని నాగేశ్వరరావు ప్రశ్నించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు.

అనంతరం నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకి చెత్త సమస్య తీవ్రమవుతున్నా ఐదేళ్ల నుంచి వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించుకోలేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందని, ఇది ఒక చెత్త ప్రభుత్వమని నాగేశ్వరరావు విమర్శించారు. చెత్త మీద పన్ను వేయడమే కాక, అదే చెత్తతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొద్ది రోజుల్లోనే డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి తరలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నాగేశ్వరరావు వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డేళ్ళ రవిచంద్ర, పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, కంద్రా మాల్యాద్రి, చిలకపాటి మధు, గుర్రం మాల్యాద్రి, గుర్రం మల్లికార్జున, చుండూరి శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ మున్నా, రూబీ ఇంకా పలువురు నాయకులు ఉన్నారు.

# మోసపూరితమైన నవరత్నాలు

## - మేలు చేసే సూపర్ సిక్స్ పథకాలు - జయంత్ బాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇనమనమెళ్లూరు గ్రామము యంపిసి నగర్లో ఆదివారం ఉదయం మండల తెలుగుదేశం అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు,2024 టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. కాలనీవాసులు, మహిళా మణులు, బిఎన్ విజయ్ కుమార్ గారిపై పూల వర్షం కురిపిస్తూ, ఘనంగా స్వాగతం పలికారు. %వీ్ా జ% నగర్ లో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో ప్రతి ఇంటికి తిరిగి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి తదుపరి సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించడంతోపాటు వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అనంతరం కాలనీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దానిపై బిఎన్ స్పందిస్తూ రేపు రాష్ట్రంలో అధికారానికి వచ్చేది తెలుగుదేశం పార్టీ, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని బి.ఎన్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జయంత్ బాబు మాట్లాడుతూ వైయస్సార్సీపి ప్రభుత్వం మోసపూరితమైన నవరత్నాలు అని చెప్పి ప్రజలను మోసం చేసింది, ప్రజలు ఆ మోసాన్ని తెలుసుకొని ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టి, తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి సైకిల్‌పై యాత్ర చేయాలని, ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఆడాక స్వాములు, గ్రామ అధ్యక్షులు నైనాల భావన్నారాయణ, యూనిట్ ఇంచార్జ్ దొప్పా శేషయ్య, మండవ గోపి చంద్, మాజీ ఎంపీటీసీ మందపల్లి శ్రీను, బూత్ ఇన్చార్జిస్ దొప్పా సుబ్బారావు, భీమవరపు శ్రీనివాసరావు, ఉప్పుగుండూరి వీరాంజనేయులు, గంగవరపు ప్రసన్న కుమార్, గంగోలు శ్రీను, బొజ్జా మంగమ్మ, తుపాకుల రమేష్, తుపాకుల సుబ్బారావు, మేకల అంజయ్య, ఎండ్లూరి సురేష్, గంగవరపు జోసఫ్, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు గుద్దేటి సురేష్ బాబు, మాదాసు ఉమామహేశ్వర రావు ,నైనాల మురళీ కృష్ణ, వెంకంశెట్టి అనిల్, సింగంశెట్టి హరికృష్ణ, రామిశెట్టి ప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్ళు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ మొక్కులు చెల్లించుటకు మండలంలోని పలు గ్రామాలతోపాటు అయిన సింగరాయకొండ, టంగుటూరు, కందుకూరు, కొండేవి, పొన్నలూరు, మర్రిపూడి మండలం నుంచి అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయంలో చేరుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు కోరిన కోరికలు తీర్చి తల్లి పోలేరమ్మంటూ ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించారు అమ్మవారి దర్శనానంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంచి పెట్టినట్టు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.శివ శంకర్ రావు తెలిపారు.



## పెద్దిపోగుకు టిక్కెట్టు కేటాయించాలని ప్రార్థనలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాదిగ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దిపోగు కోటేశ్వరరావుకు ఎమ్మెల్యే లేదా ఎంపీ టికెట్ కేటాయించాలని కోరుతూ ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రార్థనలు నిర్వహించారు. మండల పరిధిలోని నేలటూరు, కొలచల కోట, ఏడు గుండ్లపాడు, మద్దిపాడు, చంద్రపాడు గ్రామాల్లోని చర్చిలలో నిర్వహించిన ప్రార్థనలో ఆదివారం పెద్ది పోగు కోటేశ్వరరావు హాజరయ్యారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి మంచి మనసు కలగజేసి తనకు సంతనూతలపాడు ఎమ్మెల్యే టికెట్ గానీ, బాపట్ల ఎంపీ టికెట్ గాని ఇవ్వాలని కోరుతూ ప్రార్థనలను చేసినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఆ సంఘం నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



## దొడ్డవరంలో పోలీస్ కవాతు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మండల పరిధిలోని దొడ్డవరంలో ఆదివారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అంకాలమ్మ తిరునాల జరుగుతుందని పక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని తెలిపారు. ఇటువంటి సందర్భంలో గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా కవాతు నిర్వహించినట్లు చెప్పారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ వెంట స్థానిక సిబ్బంది, సిఆర్పిఎఫ్ బృందంఉన్నారు.

## బిఎన్ విజయాన్ని కాంక్షిస్తూ పాదయాత్ర

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇనమనమెళ్లూరు ఎస్సీ కాలనీకి చెందిన టి.డి.పి వీరాభిమానులు 2024 ఎన్నికల్లో బి.ఎన్.విజయ్ కుమార్ ఎమ్మెల్యే కావాలని కోరుతూ గుణదలకు పాదయాత్రను చేపట్టారు. ఆదివారం ఈ పాదయాత్రను టి.డి.పి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయకుమార్ ప్రారంభించారు. గ్రామం నుండి గుణదల మేరీ మాత చర్చి వరకు కాలనీ యువత గంగవరపు జోసఫ్, తలతోటి అశోక్, కావేటి వెంకటరావు పాదయాత్ర చేయటాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఆడక స్వాములు, నైనాల భావన్నారాయణ, దొప్పా శేషయ్య, పాటిబండ్ల అజయ్ బాబు, ఆర్ల రామాంజనేయులు, రెబ్బవరపు ప్రభాకర్, మందపల్లి శ్రీనివాసరావు, ఏలియా, దొప్పా సుబ్బయ్య, ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా మణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## జామియా మసీదులో ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ప్రార్థనలు

కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు పట్టణం కోటకట్ట వీధిలోని జామియా మసీదులో ఆదివారం సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా, ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు జామియా మసీదుకు వెళ్లి వారితో కలిసి దువా చేశారు. ఉపవాస దీక్ష ముగిసిన తర్వాత ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదుకు సంబంధించిన పలు సమస్యలను ముస్లిం మత పెద్దలు నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో సయ్యద్ సుల్తాన్, షేక్ మున్నా, షేక్ నజీర్, సయ్యద్ జహీర్, సయ్యద్ ఖాదర్ వలీ, షేక్ సలాం, రూబీ ఫిరోజ్, నాయబ్ రసూల్, గౌస్ బాషా పాల్గొన్నారు.



## డాక్టరేట్ పొందిన ఆకుపాటి వెంకటేష్‌కు సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: తమిళనాడు రాష్ట్రంలోని హొసూర్ ప్రాంతంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన సామాజిక సేవ విభాగంలో డాక్టరేట్ పొందిన టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్‌ను బెంగళూరులో ఘనంగా సన్మానించారు. ఆదివారం బెంగళూరులోని వారి నివాస గృహంలో మిత్రులు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్, తోట అశోక్ నాయుడు, సంగిశెట్టి వాసు, గూడెంశెట్టి రవి, సంగిశెట్టి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## రాఘవరావు మాస్టర్ ఉద్యోగ విరమణ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు గవర్నమెంట్ పాఠశాలలో 1994-95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అందరూ కలసి తమకు పాఠాలు చెప్పిన గురువుగారు అయిన రాఘవరావు మాస్టర్ ఉద్యోగ విరమణ సభను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వెల్లంపల్లిలో గల అవాస్ హోటల్లో ఉద్యోగ విరమణ సంఘం ఆదివారం నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ రాఘవరావు మాస్టర్ దంపతులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకే చోటికి చేరుకొని ఆనాటి రోజులను, తీపి గుర్తులను ఈరోజు గుర్తు చేసుకోవటం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు తెలిపారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు

- చంద్రబాబుతోనే రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు
- ప్రజలంతా చంద్రబాబు సారధ్యాన్ని కోరుకుంటున్నారు
- రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు మళ్ళుతుంది
- పర్చూరులో అభివృద్ధిని పునః ప్రారంభిస్తా
- అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే నా లక్ష్యం
- పేదలందరికీ నివేశన స్థలాలు అందిస్తా
- రాజకీయాలకతీతంగా అభివృద్ధి సంక్షేమం
- పర్చూరును రోల్ మోడల్ గా చేస్తా
- అన్నదాతల సంక్షేమానికి బృహత్తర కార్యక్రమం
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి







చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ప్రగతి బాట పట్టించే సత్తా ముందుచూపు చంద్రబాబుకే ఉందని, రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం చిన్నగంజాం మండలంలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు... రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు సారాధ్యాన్ని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆశలు,ఆకాంక్షలకనుగుణంగా పాలన సాగించే అనుభవం కార్యదక్షత ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు తనను తాను డ్రైవర్ గా అభివర్ణించారని పేర్కొన్నారు. ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్ని తాను అని చెప్పారని, ప్రజల కోసం ఆయన తీసుకున్న బాధ్యత అన్నారు.అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో మనం అండగా ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారని తెలిపారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని వివరించారు.అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్‌తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయిందన్నారు. జగన్ రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయని ఎద్దేవా చేశారు. మన అందరి కోసం దార్శనికుడు చంద్రబాబు నాయుడు ఉన్నారని, ప్రజలందరి కోసం నిలబడే నాయకుడు చంద్రన్న మాత్రమే అన్నారు. మిమ్మల్ని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారని చెప్పారు.యువతకు భవితకు బాబు హామీ ఇస్తున్నారని,భవిత మన బాబు బాధ్యత అన్నారు.యువతా చంద్రబాబు నాయుడు తో కలిసి రావాలని,భవిష్యత్ ప్రయాణాన్ని తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. మన సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి బాబు గారే డ్రైవర్ అన్నారు. మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు... మీ జీవన ప్రయాణం లోను మీ చంద్రన్నే మీకు డ్రైవర్‌గా ఉంటానని హామీ ఇచ్చారన్నారు. మిమ్మల్ని భద్రంగా, క్షేమంగా, సాధికారత వైపు శరవేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబు నాయుడుదే అన్నారు. రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నా రాష్ట్ర భవిష్యత్ ప్రయాణానికి అనుభవం ఉన్న డ్రైవర్ గా మారి అభివృద్ధి వైపు మిమ్మల్ని తీసుకువెళతా అని మాట ఇస్తున్నా అని బాబు గారు హామీ ఇచ్చారని తెలిపారు. పర్చూరులో అభివృద్ధిని పునః ప్రారంభిస్తామన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అని పేర్కొన్నారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలందరికీ నివేశన స్థలాలు అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో 25 వేల మందికి ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించి పర్చూరును రోల్ మోడల్ గా చేస్తామన్నారు.అన్నదాతల సంక్షేమానికి బృహత్తర కార్యక్రమం చేపడతామన్నారు. అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. యువత అందరికీ ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

## డాక్టర్ లక్ష్మి గెలుపు ఖాయం: చంద్రబాబు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి గెలుపును ఎవరూ ఆపలేరని, ఆమె గెలుపు ఖాయమని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మార్కాపురంలో ఆదివారం చంద్రబాబు ప్రజాగళం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబును దర్శి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త కడియాల లలిత్ సాగర్, కడియాల వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. దర్శిలో ఈసారి టిడిపి జెండా ఎగరటం ఖాయమని తెలిపారు. తన మీద ఎంతో నమ్మకంతో టికెట్ ఇచ్చిన చంద్రబాబుకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిజే గెలుపే నా లక్ష్యం

### దామచర్ల సమక్షంలో మస్తాన్ చౌదరి టిడిపి తీర్థం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని నవయుగ ఫౌండేషన్ అధినేత కొమ్మినేని మస్తాన్ చౌదరి అన్నారు. ఇటీవల దామచర్ల జనార్ధన్ సమక్షంలో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశం అయ్యిందన్నారు. బాలినేని పాలనలో ఒంగోలు అభివృద్ధి 30 ఏళ్ళు వెనక్కి వెళ్లిందన్నారు. ఐదేళ్ల టిడిపి పాలనలో దామచర్ల సారథ్యంలో ఒంగోలు అభివృద్ధి పరుగులు తీసింది. రోడ్లు, బ్రిడ్జీలు, త్రాగు నీటి, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. ప్రతీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. మళ్లీ ఒంగోలు ఎమ్మెల్యేగా దామచర్లను గెలిపించుకోవాల్సిన అవసరం ఒంగోలు ప్రజలపై ఉందన్నారు. తప్పకుండా డిజే గెలుపులో తాము భాగస్వాములు అవుతామని అన్నారు. దామచర్ల గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మస్తాన్ చౌదరి అన్నారు

## టిడిపి గెలుపునకు కష్టపడి పని చేయాలి

దామచర్ల సమక్షంలో పార్టీలోకి చేరిన వైసిపి నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిడిపి గెలుపుకు కష్టపడి పని చేయాలని కూటమి అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు నుసం చెన్నయ్య ఆధ్వర్యంలో ఒంగోలు నగరానికి చెందిన వైసీపీ నాయకులు చండూరి ఏడుకొండలు, పోతూలూరి శ్రీను, మీరిగ నాగేంద్రం, నండూరి ఏడుకొండలు, మలశం నాగరాజు, పోతూలూరి బ్రహ్మయ్యలు టిడిపిలోకి చేరారు. కొత్తపట్నం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మద్దిల శ్రీనివాసులరెడ్డి, కాముట్ల సుబ్బారెడ్డి, పురిని నాంచారుల రెడ్డి, మద్దిల బాలకోటిరెడ్డి, రాగాల రవీంద్ర రెడ్డిలకు కూటమి అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. వారితో పాటు 120మంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, సింగిరి శ్రీను, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొక్కాలు విప్పే మంత్రి నువ్వు జగన్‌కి బానిసవు : దామచర్ల సత్య



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష నాయకుడు వచ్చినపుడు చొక్కాలు విప్పి తిరిగే నువ్వు బానిసవా... గౌరవంగా రాజకీయాలు చేసే స్వామి బానిసా అన్న విషయం నియోజకవర్గ ప్రజలు మొత్తానికి తెలుసని టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. తెలుగుదేశంపార్టీ 2024 ఎన్నికలకు నియోజక వర్గ పార్టీ కార్యాలయంను ఆదివారం దామచర్ల సత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిమూలపు సురేష్ ఇటీవల మాట్లాడుతూ ఎమ్మెల్యే స్వామి దామచర్ల కుటుంబానికి బానిస అనడం మంత్రి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఒక మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇటువంటి చౌకబారు మాటలు మాట్లాడటం ప్రజల్లో నవ్వుల పాలు కావడం తప్ప మరోటి కాదన్నారు. ఎమ్మెల్యే స్వామి 2009 నుంచి 2024 వరకు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారని ఆయన మంచితనం ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమం నియోజక వర్గంలో స్వామిని ఒక నాయకుడిగా నిలబెట్టింద న్నారు. రాజకీయాల్లో ఎవరికి ఎవరు భాషలో ఉండరని మంత్రిగా మీరు ఉన్నారు కాబట్టి అందరూ అలా ఉంటారు అనుకోవడం మూర్ఖత్వం అన్నారు. కొండపి నియోజకవర్గంలో ఓడిపోతామన్న భయంతో ఇటువంటి మాటలు మాట్లాడటం వైసిపి నాయకులకే చెల్లిందన్నారు. సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు లాంటివని అన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం తద్యం అన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని మరియు ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్యా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, కూనపనేని సుబ్బారావు, మించల బ్రహ్మయ్య, చంటి, గాంధీ చౌదరి, కాట్రగడ్డ రామ్మోహన్‌తో పాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు స్వామి దామచర్ల కుటుంబానికి బానిస అనడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఒక మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇటువంటి చౌక వారు మాటలు మాట్లాడటం ప్రజల్లో నవ్వుల పాలు కావడం తప్ప మరోటి కాదన్నారు. ఎమ్మెల్యే స్వామి 2009 నుంచి 2024 వరకు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారని ఆయన మంచితనం ఆయన చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో స్వామిని ఒక నాయకుడిగా నిలబెట్టిందన్నారు. కొండపి నియోజకవర్గంలో ఓడిపోతామన్న భయంతో ఇటువంటి మాటలు మాట్లాడటం వైసిపి నాయకులకే చెల్లిందన్నారు. సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు లాంటివని అన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం తద్యం అన్నారు. ఎమ్మెల్యేగా స్వామిని ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సత్యా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, కూనపనేని సుబ్బారావు, మించల బ్రహ్మయ్య, చంటి, గాంధీ చౌదరి, కాట్రగడ్డ రామ్మోహన్‌తో పాటు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కలికివాయ గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కలికవాయి గ్రామానికి చెందిన 50 కుటుంబీకులు స్థానిక ఐఓఎస్ ఎదురుగా ఉన్న దామచర్ల సత్య కార్యాలయంలో సత్య సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



సత్యవారికి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సత్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ గెలుపు కొరకు కష్టపడి పని చేయాలని సూచించారు. కొండేపి శాసనసభ్యులు ఎమ్మెల్యే స్వామిని మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాంధీ చౌదరి, చీమకుర్తి కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## టీడీపీలోకి వలసల జోరు

### - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన ముఖ్య నాయకులు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో టీడీపీలోకి వలసల జోరు కొనసాగుతూ అధికార పార్టీ ముఖ్య నాయకులు వైసిపిని వీడుతున్నారు. పట్టణంలోని గాంధీ బజారులో నిర్వహించిన ప్రజాగళం సభకు ముఖ్య అతిధులుగా హాజరైన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, వారి కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి గారు, మరియు గిద్దలూరు టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి గారు హాజరయ్యారు. వారికి పట్టణ టిడీపీ శ్రేణులు మేళాతాలాలతో, పూలమాల శాలువాలు వేసి ఘణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాగుంట సమక్షంలో పట్టణానికి చెందిన సర్పంచ్ మరియు ముఖ్య నాయకులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపిని వీడిన వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభంజనంలో వైసీపీకి పతనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన బెస్తవారిపేట సర్పంచ్ దుద్దుల అశ్రీత జ్యోతి, ప్రేమానంద్, మాజీ వైస్



ఎంపీపీ బళ్లాని సుబ్బరత్నం, మాజీ వైస్ ఎయంసి చైర్మన్ మట్టా రమేష్, వాసవి టెంపుల్ ధర్మకర్త, బొంత లక్ష్మణ, వార్డు మెంబర్లు డీ. శివ, భవనాసి నాగలక్ష్మి, మాజీ ఎంపీటీసీ అనుమల లక్ష్మీదేవి, పానుగంటి నరసింహా, అనుమల శ్రీనివాసులు, గోపిశెట్టి రమణ, అవ్వారి రమణ, గోపిశెట్టి శింగరయ్య, దూదేకుల నూర్ హుస్సేన్, అప్సర బ్రదర్స్, షేగు గంగాధర్, గర్రె రంగయ్య, వాగిచర్ల మారుతి ప్రసాద్, చాటకొండ సత్యనారాయణ, బూదాల అమృత రాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరు పథకాలతోనే అభివృద్ధి : ఎస్‌టిఆర్

### - బ్రహ్మరథం పట్టిన వాలిచర్ల ప్రజలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచర్ల పంచాయితీలో గల, అప్పల రెడ్డిపల్లి గ్రామంలో కనిగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం శంఖారావం-సూపర్ సిక్స్ పథకాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలోఇంటింటికి తిరిగి ప్రజలనుకలచి, క్యాలెండర్ పంపిణీ చేస్తూ, కనిగిరి టిడిపి అసెంబ్లీఅభ్యర్థి డాక్టర్ శ్రీముక్కుఉగ్ర నరసింహ రెడ్డికి, టిడిపి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనువాసులురెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయమని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌టిఆర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చి ఐదేళ్లు గడిచిన ఒక్క రోడ్డుకు తట్టడం మట్టి కూడా పోయని ప్రభుత్వమని ఎస్సీల పథకాలను తొలగించి పప్పులు బెల్లం లాగా అందరికీ పంచుతూ ఎస్సీలను మోసం చేశారని మే 13 ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కనిగిరి టైగర్ మన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకి గిఫ్ట్‌గా ఇవ్వాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు దేవి రెడ్డి రఘునాథ కాశిరెడ్డి, మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, సానికొమ్ము శ్రీనివాసులు రెడ్డి, చావలి చిన్న వెంకటేశ్వర్లు, దేవి రెడ్డి రాజా రామి రెడ్డి, కూరాకు బాల నారాయణ,చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి,, చలికినీడి రాజేష్, బేతం ఏ స్కేల్, పగడాల శ్రీరాములు రెడ్డి, పోతురాజు వీరబ్రహ్మం, వాలి చర్ల గ్రామ కమిటీ అధ్యక్షులు ఆలా బసవయ్య, గాయం కాశిరెడ్డి, సా నికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, సైకం వెంకటేశ్వర రెడ్డి, బైన బోయిన ఎర్రయ్య,ఓబులు కొండారెడ్డి, గంగిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, కోడి పిల్లల అశోక్, కత్తి సాల్మన్, కత్తి దానియేలు, షేక్ కాసిం వలి, షేక్ హుస్సేన్, షేక్ గుంటూరు బాషా, రేళ్ళ చక్ర,కత్తి రవి, రత్తయ్య, దమ్ము ఏసేబు, కత్తి మోజస్, రామకృష్ణారెడ్డి,కూ రాకు నాగేశ్వరరావు, ప్రభయ్యా,జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట రావు గిద్ద వెంకటేశ్వర్లు డీలర్, మోడీ శ్రీనివాసులు, రావినూతల కిషోర్, మారం రెడ్డి నారాయణరెడ్డి, గిద్దా జస్వంత్, పరిసపావు కమలాకర్, పరిసపోగు నాగేంద్ర, మరిసపోగు సురేష్ తదితర తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## దద్దాలను ఎమ్మెల్యే చేయడమే తన లక్ష్యం

### - వైకాపా నేత గంటా రమణయ్య పిలుపు

పామూరు, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికలలో వైసీపీ ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ను ఎమ్మెల్యే చేయడమే తన ప్రధాన లక్ష్యమని ప్రముఖ రియల్టర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గంటా రమణయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని గంటా క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా రమణయ్య మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయన్నారు. ఈ సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.



## దర్శిలో, రాష్ట్రంలో గెలుపు కూటమిదే

### - గొట్టిపాటి విజయం ఖాయం

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలో టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, రాష్ట్రం కూటమి గెలవటం ఖాయం అని, కూటమి అభ్యర్థిగా లక్ష్మిని ప్రకటించడంతో వైకాపా నాయకులలో వణుకు పుట్టిందని దర్శి జనసేన ఇంచార్జ్ బోటుకు రమేష్ అన్నారు. దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నియోజక వర్గ ఇంచార్జి బొటుకు రమేష్, జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశంజరిగింది. ఈ సమావేశంలో టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని జనసేన నాయకులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, జనసేన ముండ్లమూరు, కురిచేడు, తాళ్లూరు, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు తోట రామారావు, మాదా వెంకట శేషయ్య, కుటాల ప్రసాద్, గుండాల నరేంద్ర ప్రసాద్, దర్శి టౌన్ అధ్యక్షులు చతిరాసి కొండయ్య, దొనకొండ పట్టణ అధ్యక్షులు షేక్ షఫివుల్లాఖాన్, జిల్లా కార్యక్రమ కమిటీ కోఆర్డినేటర్లు పసుపులేటి చిరంజీవి, పుప్పాల రుద్ర, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ వుల్లి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు పుప్పాల పాపారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుమ్మడి ఏసురత్నం టిడిపి తీర్థం

చీరాల, మేజర్ న్యూస్: ప్రజా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి ఏసురత్నం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చు కున్నాడు. జాతీయ టిడిపి కార్యాలయంలోఆదివారం గుమ్మడి ఏసురత్నం నారా లోకేష్ బాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్నాడు. ఈ సందర్భంగా గుమ్మడి ఏసురత్నం మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం టిడిపి ఆవిర్భవించిందని, టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎం కొండయ్య విజయంలో భాగమైతాం

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ఉమ్మడి కూటమి విజయంలో మేము కూడా బాగస్వాములం అవుతామని నియోజకవర్గ విశ్వకర్మ పధక ఇంచార్జి నాసిక శివాజి అన్నారు. స్థానిక కొత్తపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం మద్దులూరి మాలకొండయ్యను నాసిక శివాజి మరియు జిల్లా ముస్లీం మైనార్టీ మోర్చా సెక్రటరీ షేక్ కరీమూన్‌లు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్యను నాసిక శివాజి మరియు షేక్ కరీమూన్‌లు దుశ్శాలవా కప్పి మద్దతు తెలిపారు. అనంతరం ఎంఎం కొండయ్య మాట్లాడుతూ ఉమ్మడి పొత్తులో భాగంగా చీరాల నియోజకవర్గ బీజేపీ కుటుంబ సభ్యులందరూ ఇతర ఉమ్మడి కూటమి పార్టీలతో కలిసి తమ మద్దతును కూడా ప్రకటించాలని కోరారు.



## ఎంఎం కొండయ్యకు భారీగా మద్దతులు

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య కు భారీగా మద్దుతు చేకూరుతుంది. స్థానిక కొత్తపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆదివారం వివిధ సామాజిక వర్గ సంఘాల నాయకులు ఎంఎం కొండయ్యను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా



తెలగ, బలిజ, కాపు సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎంఎం కొండయ్య నియోజకవర్గంలో విజయం సాధించి ఎలమ్మెల్యేగా విజయం సాధించేందుకు మేము కూడా భాగస్వాములం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవల్లి భాగ్యలక్ష్మి, ఆర్‌కె నాయుడు, అలా శ్రీధర్, తోట రాజ్‌కుమార్, కందుల నాగరాజు, యలవర్తి లోకేష్, సుబ్రమణ్యం, నారిన విష్ణువర్ధన్ తదితర తెలగ, బలిత, కాపు సంఘ నాయకులు, యువకులు తదితరులున్నారు.

## శ్రీకృష్ణ యాదవ అన్న సత్రంలో అన్నదానం



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని వెలుగొండ క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా శ్రీకృష్ణ యాదవ అన్నసత్రంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని సత్రం కమిటీ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో అన్న సత్ర అధ్యక్షులు సాధమువీర యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగం వెంకటేశ్వర్లు యాదవ్, కోశాధికారి పిన్నిక నాగేశ్వరరావు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈర్ల బాల వెంకటేశ్వర్లు యాదవ్, ఉక్కుటూరి కాశయ్య యాదవ్, మద్దిమడుగు బాల వెంకటేశ్వర్లు, రాజయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## ఈస్టర్ వేడుకలో కరణం వెంకటేష్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక వేడుకలో పాల్గొన్నారు. స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చిలో ఆదివారం నిర్వహించిన ఈస్టర్ పండుగ వేడుకకు కరణం వెంకటేష్‌బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దైవ సేవకులు కరణం వెంకటేష్‌బాబు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొంది నియోజకవర్గ పగ్గాలు చేపట్టాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో డేటా అశోక్, జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, మల్లెల లలితారాజశేఖర్, యాతం మేరిబాబు, వాసిమల్ల బ్రదర్స్, గొర్రెముచ్చు సోనీ, పిడతల అభిషేక్, మచ్చా సువార్త, గరికపాటి సుధీర్, డేటా అశోక్, యాతం క్రాంతి, రవి, చర్చి ఫాస్టర్సు, చర్చి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ఎస్సై జనార్ధన్ ఎన్నో అవార్డులందుకోవాలి

చీరాల, మేజర్ న్యూస్: ఉత్తమ పోలీస్ అవార్డు గ్రహీత కర్లపాలెం ఎస్సై పి జనార్ధన్ మరెన్నో అవార్డులందుకోవాలని తేళ్ల రాంబాబు ఆకాంక్షించారు. స్థానిక తోటవారిపాలెం గిరిజన మహిళలకు, పురుషులకు ఎస్సై జనార్ధన్ ఉత్తమ పోలీస్ అవార్డు గెలుచుకున్నందుకు గాను భోజనం పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తేళ్ల రాంబాబు మాట్లాడుతూ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ ఎంతో మంది పేదలకు తన వంతు సాయం అందజేయడం అభినందనీయమని కొనియాడారు.



## అక్రమ నిర్మాణాలు అరికట్టే వారే లేరా...?



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని వై జంక్షన్ సమీపంలో ఇరిగేషన్ కాలువ పైన అక్రమంగా నిర్మాణం చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడమే మరిచారా అని అక్కడి స్థానిక ప్రజలు అగ్రహాయిత్యం చేస్తున్నారు ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేస్తున్న చూసి చూడనట్టు ఎవరిస్తున్న ఇరిగేషన్ పంచాయతీ అధికారులు అలాగే అక్కడ స్థానిక ప్రజలు అధికారులకు పలు మార్లు సమాచారం ఇచ్చిన అధికారులు స్పందించడంలో విఫ్లమయ్యారని ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా ఇటువంటి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని అక్కడ స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## టీడీపీలోకి 30 కుటుంబాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్ గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గారి సమక్షంలో కృష్ణంశెట్టి పల్లె పంచాయితీ అక్కలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వార్డు మెంబర్ చిలకల పిచ్చిరెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామంలోని 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో స్థానిక నాయకుడైన అశోక్ రెడ్డి గారిని గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్రైస్తవ సమాజం ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోని జేఎంబి చర్చి ఆధ్వర్యంలో కొండపై వేకువజామున ప్రత్యేక ఆరాధనలు జరిగాయి. అనంతరం జేఎంబీ చర్చిలో ఇరు వైపులు ఆరాధనలు జరిగాయి. పాటలు పాడి దేవుడ్నీ మహిమ పరిచారు. ఈ కార్యక్రమానికి సంఘ చైర్మన్ కే. పద్మజ్యోతి సెక్రటరీ వై రాజశేఖర్ ట్రెజరర్ జి. జగజీవన్‌రావు, కమిటీ సభ్యులు పి. సుధీర్ కుమార్ స్వరూప్ కె. హెరాల్డ్ మోజెస్ సాల్మన్ రాజు, ఐ. తోట కుమార్ పాల్గొన్నారు.

## భాగ్యనగర్‌లో 'స్త్రీ శక్తితో శచీ దేవి'కి విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 19వ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ 4 లైన్‌లో స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బాలినేని సతీమణి శచీదేవి ఇంటింటా పర్యటించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే అన్నీ వర్గాల అభివృద్ధి సాధ్యమని సూచించారు. ఐదేళ్ల పాలనలో ఒంగోలులో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ బాబు (చిన్నారి), డివిజన్ అధ్యక్షులు ఆర్. రాజేష్, వెలుగోటి రవిచంద్ర, పవన్, నరేష్, అనిల్, సురేష్, సుతారం, శీను, హౌసింగ్ నుంచి రాతపూడి కరుణాకర్, మూరతోటి అశోక్, శ్రీకాంత్, రామాంజనేయులు, బాబు నాయక్, సౌరీలు, రామగిరి రాజు, ఉమ్మడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దళితులు 100కు డయల్ చేసినా స్పందన శూన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత కూలీలకు, పొగాకు బ్యార్నీ యజమానులకు మధ్య తలెత్తిన సమస్యను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పరిష్కరించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం బుచ్చి బాపనపల్లి, ప్రకాశం జిల్లా దొనకొండ మండలం నారసింహపల్లి, మార్కాపురం మండలం కందివారిపల్లి గ్రామాల నుండి, 11 జతల దళిత కూలీలు, ఒక మేస్త్రి పొట్ట చేత పట్టుకొని ఒంగోలు పట్టణ శివారు కొత్త మామిడిపాలెం గ్రామంలో పచ్చాకు పనికి వచ్చారు. జతకు రూ 1,70,000 కూలి మాట్లాడుకున్నారు. మేదరమెట్ల హరికృష్ణ, బాలకృష్ణ, రామ్మూర్తి బార్నీలలో మూడు నెలలపాటు వచ్చాకు పనిచేశారు. పని చేయించుకున్న బ్యార్నీ యజమానులు దళిత కూలీల డబ్బులు జతకు లక్ష డెబ్బై వేలు ఇచ్చేందుకు నిరాకరించారు. మాట్లాడుకుంది 1,70,000 రూపాయలు కాదని 1,50,000 రూపాయలు అని పేచి పెట్టారు. కూలి అడిగిన దళితులను అవమానించారు. దీంతో దళిత కూలీలు అత్యవసర పోలీస్ సహాయం డయల్ 100కు శనివారం ఫోన్ చేశారు. డయల్ 100కు ఫోన్ పోయిందిగాని, దళిత కూలీలకు న్యాయం దొరకలేదు. వారంతా ఎస్సీలు కావడంతో కనీస స్పందన కూడా లేకుండా పోయింది. దీంతో దళిత కూలీలు ఆదివారం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్కు వెళ్లారు. అక్కడ కూడా వీరిని పట్టించుకున్న వారు లేరు. స్పందించిన నీలం నాగేంద్రరావు, ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ కు వెళ్లి బాధిత కూలీలను విచారించారు. సీఐ భక్తవత్సల రెడ్డితో మాట్లాడారు. తనకేమీ తెలియదని సిఐ చెప్పారు. బ్యార్నీ యజమానులు, దళిత కూలీలతో మాట్లాడి, దళిత కూలీలకు రావలసిన డబ్బులను బ్యార్నీ యజమానుల నుంచి ఇప్పించి, ఈస్టర్ పండగ రోజు దళిత కూలీల సమస్యను పరిష్కరించారు. బాధిత దళిత కూలీలు, మేస్త్రి డోల చిన్నప్ప దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, కాకుమాను రవి, జనుమాల నాగయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోటూరి ఉదయం స్ఫూర్తితో మహిళా సమస్యలపై ఉద్యమిద్దాం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహిళా ఉద్యమనేత, ఏపి ప్రజాతంత్ర మహిళా సంఘం వ్యవస్థాపకులు మోటూరి ఉదయం స్ఫూర్తితో మహిళా సమస్యలపై ఉద్యమాలు సాగిద్దామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. మోటూరి ఉదయం 22వ వర్ధంతి కార్యక్రమం ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య నగర్‌లో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమాదేవి మాట్లాడుతూ గుంటూరు జిల్లా కమ్మవారి పాలెంలో 1924లో సంపన్న రైతు కుటుంబంలో ఉదయం జన్మించారని, కమ్యూనిస్టు భావాలు కలిగిన వారి కుటుంబంలో పుట్టిన ఆమె చిన్నతనం నుంచే స్వేచ్ఛ, స్వతంత్ర భావాలు కలిగి వుండేవారని తెలిపారు. ఆమె భర్త మోటూరి హనుమంతరావు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఉదయమ్మ జీవితం మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ముందుగా ఉదయమ్మ చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు బత్తుల పెద్ద గోవిందమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, ఐద్వా నాయకులు పి రమణ, డి. మధురవాణి, కే. సామ్రాజ్యం, కె.రమాదేవి, కె.సుబ్బలు, కే. జయమ్మ, డి.తిరుపతమ్మ, సిహెచ్ గురవమ్మ, ఎస్ బుజ్జి, జి. మరియమ్మ, ఎం. నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ళ ప్రతిరూపాలలో కళాకారుడు మండవ అంజయ్య



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పరిధిలోని దొడ్డవరం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ జగన్మాత అంకాలమ్మ తల్లి వారి తిరునాళ్లలో అంకాలమ్మ వేషధారణతో మద్దిపాడు మండలం సీతారాంపురం గ్రామ కళాకారుడైన మండవ అంజయ్య తిరునాళ్లకు వచ్చిన అనేకమంది భక్తులు అంజయ్య వేషధారణ చూసి ఎంతో తన్మయత్నం చెంది, అమ్మవారిని సాక్షాత్తుగా చూసినట్లుగా అనుభూతి పొంది, అంజయ్యని అభినందిం చారు. అంజయ్య సూర్య దినపత్రిక వారితో వేషధారణపై ముచ్చటించగా దేవుళ్ళ వేషాధారణ చేయటం నాకు ఎంతో సంతోషంగా ఉంటుందని, నా కుటుంబం చాలా సంతోషాలతో ఉంటుందని, నేను ఇలా వేషధారణ చేయటం నా పూర్వజన్మ సుకృత ఫలితమని, భగవంతుడు నాకు ఇచ్చిన అయుష్షు ఉన్నంతవరకు ఇలా దేవుళ్ళ సేవలో నా జీవితాన్ని గడుపుతానని, తన మనసులోని భావాలను సంతోషంతో తెలియపరిచాడు. తన మనసులోని కోరిక ఏమిటంటే పూర్వపు రోజులలో పెద్దలు ఆదరించిన ఈ వేషధారణలు అంతరించిపోకుండా, ప్రజలు సహకరిం చవలసినదిగా కోరారు.

## పోలేరమ్మ ఉత్సవంలో అన్నా కృష్ణచైతన్య



పొదిలి రూరల్, మేజర్‌న్యూస్ : మండలంలోని ఏలూరు ఆదివారం జరిగిన కొలుపుల మహోత్సవానికి మార్కాపురం నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అన్న రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నా రెడ్డి, మండలకన్వీనర్ దుగ్గముపూడి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచి ఉడుముల గురువారెడ్డి, యూత్ నాయకులు గుజ్జుల గిరిబాబు రెడ్డి, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ తాలూరి సింగయ్య, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్, పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రచారంలో పానెం చిన్న హనిమిరెడ్డి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలం, కొప్పెరపాడు గ్రామం నందు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ గారితో కలిసి పాల్గొన్న అద్దంకి నియోజ కవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన్న హనిమి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన నందిగం సురేష్ మరియు హనిమి రెడ్డి కి వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శివాలయం నందు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ నందు చర్చి లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నందిగం సురేష్మా ట్లాడు తూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహ న్ రెడ్డి గారిని గెలిపించాలని కోరారు. అదేవిధంగా బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నందిగం సురేష్ అనే నన్ను మరియు అద్దంకి ఎమ్మెల్యే గా పానెం చిన్న హనిమి రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి,ఎంపీపీ,వైస్ ఎంపీపీ లు, మండల పార్టీ కన్వీనర్, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు,మండల జెసిఎస్ ఇంఛార్జి, సచివాలయం కన్వీనర్ లు,గృహ సారథులు,బూత్ కమిటీ సభ్యులు,సోషల్ మీడియా మిత్రులు,వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# బిఎస్పీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బహుజన సమాజ్ పార్టీ ఒంగోలు పార్లమెంట్, ఎమ్మెల్యే అభ్యర్థులతో ఒంగోలు బీఎస్పీ ఆఫీసులో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశానికి బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాటిపర్తి వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీఎస్పీ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ధరణికోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇంకా బడుగు బలహీనవర్గాలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లోను బహుజన సమాజ్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని, దేశంలోనూ రాష్ట్రంలోనూ బహుజన సమాజ్ పార్టీనీ రాజ్యాధికారంలో తీసుకొచ్చే దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గం ఒంగోలు పార్లమెంట్‌లోను బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి అధిక మెజార్టీతో బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను పార్లమెంట్ అభ్యర్థి అయిన ధరణికోట లక్ష్మీనారాయణ నన్ను గెలిపించాలని కోరారు. అదేవిధంగా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజలందరూ ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాతపూడి ప్రభుదాస్, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందాడి మరియదాస్, దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇత్తడి జోష్, కొండేపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకి ప్రసాద్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రాచోటి ప్రసాద్, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఇస ఆకుల జయరాజ్, బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్, బీసీ సంఘ నాయకులు షేక్ అజీజి, నిడమానూరు శీను, మురళి, హనుమంతు, లోకేష్, హరికృష్ణ, దళిత సంఘ నాయకులు వంశి, చంద్ర, ఏలియా పాల్గొన్నారు.